ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
5
కృష్ణా జిల్లా వార్తలు
సోమవారం 9 డిసెంబరు 2024



మల్లవల్లిలో కామన్ సైట్ రగడ

మల్లవల్లి మోడల్ ఇండస్ట్రియల్ కారిడార్ కామన్ సైట్ విషయమై మల్లవల్లి గ్రామస్తులు, రెవెన్యూ అధికారుల మధ్య వివాదం చిలిచిలికి గాలీవానగా మారింది. వందెకరాల కామన్‌సైట్‌ను జిల్లా యంత్రాంగం స్వాధీనం చేసుకోవటానికి ఆదివారం చేసిన ప్రయత్నాలను మల్లవల్లి గ్రామస్తులు అడ్డుకుని తీవ్రంగా ప్రతిఘటించారు. కలెక్టర్ ఆదేశాలతో రంగంలోకి దిగిన ఆర్డీవో దూకుడుగా వ్యవహరించటంతో మల్లవల్లి గ్రామస్తులు ఆగ్రహంతో రగిలిపోతూ ఆయన్ను చుట్టుముట్టారు. దీంతో సాయంత్రం వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ గ్రామస్తులతో చర్చించారు. చర్చలు విఫలం కావడంతో మల్లవల్లి గ్రామం తరఫున ఒక కమిటీ ఏర్పడితే చర్చించటానికి కలెక్టర్ ఆసక్తి చూపారు. రైతుల ప్రతిఘటనతో తాత్కాలికంగా కామన్‌సైట్ స్వాధీనం వాయిదా పడింది.


గుడివాడ ఆర్డీవో సుబ్రహ్మణ్యాన్ని చుట్టుముట్టిన మల్లవల్లి గ్రామస్తులు

వంద ఎకరాల కామన్ సైట్ స్వాధీనానికి రెవెన్యూ అధికారుల యత్నం

(ఆంధ్రజ్యోతి, విజయవాడ/ హనుమాన్‌జంక్షన్ రూరల్) : మల్లవల్లిలో మోడల్ ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు కోసం రెవెన్యూ ఫారెస్ట్ (అడవి పోరంబోకు)గా ఉన్న 1300 ఎకరాల భూములను గత టీడీపీ ప్రభుత్వం హయాంలో సేకరించారు. ఈ భూములను సేకరించే క్రమంలో మల్లవల్లి గ్రామస్తుల కోసం కామన్‌సైట్‌గా 100 ఎకరాలను కేటాయిస్తున్నట్టు చెప్పారు. మిగిలిన 1200 ఎకరాలను మోడల్ ఇండస్ట్రియల్ పార్క్‌కు కేటాయించారు. మల్లవల్లి గ్రామస్తులకు ఇచ్చిన కామన్‌సైట్‌కు ఆ తర్వాత ఫెన్సింగ్ వేశారు. అప్పట్లో మౌఖికంగా ఏపీఐఐసీ అధికారులు ఈ కామన్‌సైట్‌ను మల్లవల్లి గ్రామస్తులకు కేటాయించినట్టు చెప్పారు. దీంతో అప్పటి నుంచి మల్లవల్లి గ్రామస్తులు ఈ కామన్‌సైట్‌కు కాపలాదారుడిని పెట్టుకుని సంరక్షించుకుంటున్నారు.

వైసీపీ హయాంలో కబ్జాకు యత్నం

వైసీపీ ప్రభుత్వ హయాంలో ఈ 100 ఎకరాల కామన్‌సైట్‌ను కబ్జా చేసేందుకు ప్రయత్నాలు జరగ్గా మల్లవల్లి గ్రామస్తులు అడ్డుకున్నారు. దీంతో రూటు మార్చి ఇళ్ల స్థలాలు ఇస్తామని లే అవుట్ వేశారు. లే అవుట్ అయితే వేశారు కానీ ఇళ్ల పట్టాలు కానీ, ఇళ్లు కానీ మంజూరు చేయలేదు. ఇళ్ల స్థలాల పేరుతో కామన్ సైట్ కబ్జా కాకుండా మల్లవల్లి గ్రామస్తులు అనుక్షణం కంటికి రెప్పలా కాపాడుకుంటున్నారు. ఈ క్రమంలో కామన్‌సైట్‌పై ఏపీఐఐసీ అధికారుల కన్ను పడింది. పారిశ్రామికవేత్తలకు కేటాయింపులు చేయటానికి ఈ కామన్‌సైట్‌ను ఎంచుకున్నారు. వాస్తవానికి మల్లవల్లి రెవెన్యూ ఫారెస్ట్ కింద మరో 1500 ఎకరాలకు పైగా భూములు ఉన్నాయి. అటు వైపు వెళ్లకుండా ఏపీఐఐసీ అధికారులు కామన్‌సైట్ పైనే దృష్టి సారించారు. జిల్లా రెవెన్యూ యంత్రాంగం, జిల్లా యంత్రాంగం కూడా మల్లవల్లి మోడల్ ఇండస్ట్రియల్ పార్క్‌నే టార్గెట్ చేయటంతో మల్లవల్లి గ్రామస్తులు ప్రతిఘటిస్తూ వస్తున్నారు.

ఊరంతా కదిలొచ్చి ఆందోళన.. తీవ్రంగా ప్రతిఘటన

- దూకుడుగా వ్యవహరించిన ఆర్డీవో సుబ్రహ్మణ్యం
- ఆయన్ను చుట్టుముట్టి నిరసనాగ్రహం తెలిపిన గ్రామస్తులు
- తహసీల్దార్ కార్యాలయం నుంచి వీసీలో రైతులతో కలెక్టర్ చర్చలు
- గ్రామ కమిటీ ఏర్పడితే చర్చలను ముందుకు తీసుకెళ్దామని సూచన
- తాత్కాలికంగా స్వాధీనం ఆపిన జిల్లా యంత్రాంగం

పతాక స్థాయికి వివాదం

కామన్‌సైట్ వివాదం పతాక స్థాయికి చేరింది. కామన్‌సైట్‌ను ఎట్టి పరిస్థితుల్లో తీసుకుంటామని జిల్లా రెవెన్యూ యంత్రాంగం ఒకవైపు.. మమ్మల్ని కాదని తీసుకుంటే ఆందోళన తీవ్రతరం చేస్తామని మల్లవల్లి గ్రామస్తులు మరోవైపు మొహరించటంతో ఆదివారం మల్లవల్లి పారిశ్రామికవాడ రణరంగాన్ని తలపించింది. కామన్‌సైట్‌ను స్వాధీనం చేసుకునేందుకు ఏపీఐఐసీ, రెవెన్యూ అధికారులు చేసిన ప్రయత్నాలను మల్లవల్లి గ్రామస్తులు అడ్డుకున్నారు. గుడివాడ ఆర్డీవో సుబ్రహ్మణ్యంతో రైతులు తీవ్ర వాగ్వాదానికి దిగారు. ఆయన కరాఖండిగా ఆ స్థలం తమదేనని, కామన్‌సైట్ కోసం వేరేచోట ప్రత్యామ్నాయంగా ఇవ్వటం జరుగుతుందని చెప్పటంతో చుట్టుముట్టారు. కామన్‌సైట్ గురించి ఈ రోజు కొత్త పల్లవి ఎత్త వద్దని తమను అన్యాయం చేసే విధంగా వ్యవహరించవద్దని ఆయనపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆర్డీవో, మల్లవల్లి గ్రామస్తుల మధ్యన సుమారు పావు గంట పాటు మాటల యుద్ధమే జరిగింది. దీంతో సాయంత్రం వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ గ్రామస్తులతో మాట్లాడారు. ఈ చర్చలు విఫలం కావడంతో మల్లవల్లి గ్రామం తరఫున ఒక కమిటీ ఏర్పడితే చర్చించటానికి కలెక్టర్ ఆసక్తి చూపారు. రైతుల ప్రతిఘటనతో తాత్కాలికంగా కామన్‌సైట్ స్వాధీనం వాయిదా పడింది. ఈ నేపథ్యంలో మల్లవల్లి సందర్శనకు రావాల్సిన కలెక్టర్ బాలాజి అర్ధంతరంగా పర్యటన రద్దు చేసుకున్నారు.

సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్తాం



మల్లవల్లికి 13 ఏళ్లు సర్పంచ్‌గా పనిచేశా. జీవో నెం 456 ప్రకారం 2016లో 1,460 ఎకరాల్లో పారిశ్రామికవాడకు 1,360 ఎకరాలు, గ్రామ అవసరాలకు 100 ఎకరాలు కేటాయించారు. ఆ భూమిని విడగొట్టి ఫెన్సింగ్ కూడా వేయించాం. ఇప్పుడు మళ్లీ అది ప్రభుత్వ భూమి అనడం సరికాదు. గ్రామ అవసరాలకు కేటాయించిన భూమిని వదిలే ప్రసక్తేలేదు. ఈ విషయం సీఎం దృష్టికి తీసుకెళ్తాం.

- యనమదల వెంకయ్యారావు, మాజీ సర్పంచ్, టీడీపీ అధ్యక్షుడు

ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారు



పంచాయతీకి ఎటువంటి సమాచారం ఇవ్వకుండా గ్రామ అవసరాలకు కేటాయించిన భూమిని ఏపీఐఐసీకి ఎలా కేటాయించారో అర్థం కావడంలేదు. గ్రామానికి కేటాయించిన భూమిలో హైస్కూల్ నిర్మాణం కూడా జరుగుతోంది.. గ్రామావసరాలకు కేటయించిన భూమిని గ్రామ పంచాయితీకి ఎటువంటి సమాచారంగానీ, నోటీసు గానీ ఇవ్వకుండా ఏపీఐఐసీకి కేటాయించడంలో రెవిన్యూశాఖ ఏదో మతలబు జరితుందనిపిస్తోంది.

- కట్టుబోయిన నాగమణి, సర్పంచ్, మల్లవల్లి



పురాతన సాగునీటి వంతెన కూల్చివేత

ఇరిగేషన్ స్థలం ఆక్రమణకు యత్నం

అడ్డుకున్న గ్రామస్తులు, ఇరిగేషన్ సిబ్బంది


పురాతన వంతెన

తోట్లవల్లూరు, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి) : వల్లూరుపాలెం వద్ద కృష్ణానది కరకట్ట పక్కన ఇరిగేషన్ శాఖకు చెందిన స్థలాన్ని కబ్జా చేసేందుకు ఓ వ్యక్తి అతి పురాతన సాగునీటి వంతెనను సగం కూల్చేశాడు. సెలవు దినమైన ఆదివారం ఎక్స్‌కవేటర్ తెచ్చి ఈ పురాతన వంతెనను పడగొడుతున్న సమాచారం తెలుసుకున్న గ్రామస్తులు చెన్నుపాటి శ్రీధర్, కొనకాల వాసు, ఆచంట నాగసతీష్ తదితరులు వచ్చి అడ్డుకుని ఇరిగేషన్ సిబ్బందికి సమాచారం అందించారు. గ్రామస్తుల రాకతో ఎక్సకవేటర్ డ్రైవర్ పలాయనం సాగించటంతో ఘటనా స్థలం నుంచి బయటకు వెళ్లకుండా నిలిపివేశారు. ఆ తరువాత ఇరిగేషన్ సిబ్బంది రహంతుల్లా, వి.నాగరాజు, ఎల్.శ్రీనివాసరావు వచ్చి ఎక్స్‌కవేటర్‌ను స్వాధీనం చేసుకుని ఉన్నతాధికారులకు సమాచారం అందించారు. దీంతో ఆర్సీ జేఈ జనార్ధన్ వచ్చి ధ్వంసమైన వంతెనను పరిశీలించారు.

వంతెనను తొలగించి పొలంలో కలిపేందుకు..

1935కు పూర్వం కృష్ణానది నుంచి వల్లూరుపాలెం పక్కగా ఆగాకోడు చానల్ ద్వారా జిల్లాలోని పలు ప్రాంతాలకు సాగునీటిని అందించేవారని పెద్దలు, ఇరిగేషన్ సిబ్బంది చెప్పారు. అప్పుడు నదిలో నుంచి వంతెన ద్వారా నీరు ప్రవహిస్తుండగా ప్రజలు రాకపోకలు సాగించేందుకు దానిపై రహదారి కూడా నిర్మించారని, 1935లో కేఈబీ కెనాల్ తవ్విన తరువాత దీని ప్రాధాన్యత తగ్గిపోయిందని అన్నారు. ఈ వంతెన చుట్టూ పలువురు రైతులకు పట్టా భూములున్నాయి. విజయవాడకు చెందిన ఓ వ్యక్తి ఇక్కడ పొలం కొనుగోలు చేసి ఈ అతి అపురాతన వంతెనను తొలగించి పొలంలో కలిపేందుకు ఈ దారుణానికి ఒడిగట్టాడని గ్రామస్తులు చెపుతున్నారు. ఆర్సీ ఈఈ, డీఈ సోమవారం వచ్చి పరిశీలించే అవకాశం ఉందని తెలిసింది. ఉన్నతాధికారులు పరిశీలించి ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాల్సి ఉంది.

మహోజ్వల శక్తి అల్లూరి

- విగ్రహావిష్కరణ సభలో కేంద్రమంత్రి శ్రీనివాసవర్మ

6లో

పశ్చిమ బైపాస్‌పై రైతుల నిరసన!

- విద్యుత్ స్తంభాల ఏర్పాటు పనుల అడ్డగింత
- అదుపులోకి తీసుకున్న పోలీసులు

ఎక్సైజ్‌లో వసూల్ రాజా!



నెలకు రూ.అర కోటి జేబులో పడాల్సిందే!

- ఎక్సైజ్ శాఖ మంత్రి ఇలాకాలోనే వసూళ్లు..
- ఎన్‌ఫోర్సుమెంట్ విభాగానికి మామూళ్ల మత్తు
- అంతా తానై చక్రం తిప్పుతున్న సీఐ స్థాయి అధికారి

ఆయన ఎక్సైజ్ శాఖలో ఎన్‌ఫోర్సుమెంట్ విభాగంలో సీఐ స్థాయి అధికారి. ఆయన పేరు చెబితే కృష్ణాజిల్లాలో మద్యం దుకాణదారులు బెంబేలెత్తిపోతున్నారు. ఓ వైపు మద్యం విక్రయాలపై కమీషన్ గిట్టుబాటు కాక ఇబ్బందులు పడుతున్న మద్యం వ్యాపారుల నుంచి సదరు అధికారి నెలవారీ టార్గెట్లు పెట్టి మరీ వసూళ్లకు పాల్పడటం చర్చనీయాంశంగా మారింది. ఈయన నెలవారీ వసూళ్ల టార్గెట్ తెలిస్తే కళ్లు తిరిగాల్సిందే.! నెలకు రూ.అరకోటి వసూలు చేయాలన్న లక్ష్యంతో ఈయన తమను వేధింపులకు గురిచేస్తున్నారని మద్యం దుకాణదారులు వాపోతున్నారు.



(విజయవాడ - ఆంధ్రజ్యోతి) కృష్ణాజిల్లాలో 123 మద్యం దుకాణాలు, 32 బార్లు ఉన్నాయి. మద్యం దుకాణాల్లో మద్యం పక్కదారి పట్టకుండా, బెల్టు షాపుల ద్వారా విక్రయాలు జరగకుండా, నిర్ణీత వేళల్లోనే మద్యం విక్రయాలు జరిగేలా చూసేందుకు ఎక్సైజ్ శాఖలో ఎన్‌ఫోర్సుమెంటు విభాగం ఉంటుంది. ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఆధ్వర్యంలో నడిచే ఈ విభాగంలో ఏఈఎస్, సీఐ ఉంటారు. గత ప్రభుత్వ హయాంలో ఏర్పాటు చేసిన స్పెషల్ ఎన్‌ఫోర్సుమెంట్(సెబ్)లో పనిచేసిన ఓ సీఐ ప్రస్తుతం కృష్ణాజిల్లా ఎన్‌ఫోర్సుమెంటు విభాగంలో పనిచేస్తున్నారు. ఈయన ఇటీవల మద్యం దుకాణదారులందరికీ తన వద్ద పనిచేసే సిబ్బంది ద్వారా ఓ సందేశం పంపారు. నెలకు ఎక్సైజ్ కార్యాలయం ఖర్చులకు గాను ప్రతి మద్యం దుకాణం యజమాని రూ.30వేలు ఇవ్వాలని, బార్ యజమానులు రూ.50 వేలు ఇవ్వాలనేది ఈ సందేశం సారాంశం. ఈ లెక్కన 123 మద్యం దుకాణల నుంచి నెలవారీ రూ.36.90 లక్షలు, బార్ల నుంచి రూ.16 లక్షలు నెలవారీ మామూళ్ల రూపంలో వసూలు చేస్తున్నారు. నెలవారీ మామూళ్లు ఇవ్వని దుకాణదారులను కేసులు పెట్టి వేధింపులకు గురి చేస్తానని బెదిరిస్తున్నట్టు సమాచారం. గతంలో సెబ్‌లో పనిచేసే సమయంలో నాటి డీసీపీ మోకా సత్తిబాబుకు అత్యంత సన్నిహితుడిగా పేరుబడిన ఈయన సెబ్‌లోనూ భారీగా వసూళ్ల దందా నడిపించారనే విమర్శలు ఉన్నాయి.

పైసలు ఇవ్వకపోతే కేసులే..

- మచిలీపట్నంలో 8 మద్యం దుకాణాలు ఉన్నాయి. ఓ దుకాణదారుడు తమకు కమీషన్ 20 శాతం రావాల్సింది 10 శాతం కూడా గిట్టుబాటు కావడం లేదని మామూళ్లు అంత ఇచ్చుకోలేమని చెప్పడంతో ఆయనపై మద్యం దుకాణం వద్దే అనధికార బార్ నిర్వహిస్తున్నారంటూ కేసు పెట్టారు. దీన్ని 9సీ కేసు లేదా లూజ్ కేసు అంటారు.
- గన్నవరం నియోజకవర్గంలో 23 మద్యం దుకాణాలు ఉండగా సగం మంది మామూళ్లు ఇవ్వడానికి విముఖత చూపడంతో ఆరుగురిపై లూజ్ కేసులు పెట్టడంతో మిగిలిన వారు మామూళ్లు ఇచ్చుకునేందుకు సిద్ధమయ్యారు.

కృష్ణా జిల్లావ్యాప్తంగా దాదాపు అన్ని చోట్లా ఇదే తంతు నడుస్తోంది. మామూళ్లు ఇవ్వకుంటే కేసులకు సిద్ధపడాలని స్వయంగా సదరు సీఐ హెచ్చరికలు జారీ చేస్తుండటం గమనార్హం. ఎన్‌ఫోర్సుమెంటు వారికే నెలకు రూ.30వేలు ఇచ్చి మళ్లీ ఎక్సైజ్ స్టేషన్ల వారీగా మరో రూ.30వేలు మామూళ్లు, ఈఎస్, ఏసీ ఇలా అందరికీ మామూళ్లు ఇచ్చుకుంటూ పోతే తమకు మిగిలేది ఏమీ ఉండదని, ఇలాగైతే మద్యం దుకాణాలను నిర్వహించుకోలేమని దుకాణదారులు వాపోతున్నారు. సదరు సీఐ తంతుపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయాలని మద్యం దుకాణదారులు భావిస్తున్నారు.

వైసీపీ నేతల కనుసన్నల్లో ఇసుక దందా!

పాపవినాశనం రెడ్‌జోన్ క్వారీలో యథేచ్ఛగా తవ్వకాలు

అడ్డుకున్న సొసైటీ సభ్యులు, రెవెన్యూ ఉద్యోగులు

- మాపై కేసులు పెడితే మీ సంగతి చూస్తామని వీఆర్వోకు బెదిరింపులు
- జేసీబీ స్వాధీనం చేసుకుని స్టేషన్‌కు తరలించినా చర్యలు శూన్యం


పోలీస్ స్టేషన్‌కు తరలించిన జేసీబీ

ఘంటసాల, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి) : ఘంటసాల మండలం పాపవినాశనం గ్రామ పరిధిలో ఉన్న కృష్ణానది రేవులో వైసీపీ నేతలు ఇసుక దందాకు తెరతీశారు. రెడ్ జోన్ పరిధిలో ఉన్న ఈ క్వారీలో యథేచ్ఛగా ఇసుక తవ్వకాలు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో శనివారం రాత్రి జేసీబీ సహాయంలో ఇసుక అక్రమ రవాణా చేస్తుండటంతో విషయం తెలుసుకున్న సొసైటీ సభ్యులు రవాణాను అడ్డుకుని రెవెన్యూ అధికారులకు సమాచారం అందించారు.

రెడ్‌జోన్ క్వారీలో తవ్వకాలు

రెడ్ జోన్ ఉన్న క్వారీల్లో ఇసుక తవ్వకాలు నిషేధిస్తున్నట్టు తహసీల్దార్ విజయప్రసాద్ గతంలోనే స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. పాపవినాశనం క్వారీ రెడ్ జోన్‌లో ఉన్న విషయం తెలిసినా అక్రమార్కులు ఇసుక దందాకు బరి తెగించారు. పగటి పూట అయితే ఇబ్బందులు తలెత్తుతాయని భావించి రాత్రి 10 గంటల సమయంలో అక్రమ ఇసుక రవాణాకు శ్రీకారం చుట్టారు. ఇసుక రవాణా సమాచారం రెవెన్యూ, పోలీసులకు వెళ్లిందన్న విషయం తెలుసుకున్న అక్రమార్కులు ట్రాక్టర్లతో బయటికి వెళ్లిపోయారు.

వీఆర్వోకు బెదిరింపులు

పాపవినాశనం క్వారీ నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్నారన్న విషయం తెలుసుకున్న వీఆర్వో శివప్రసాద్ వీఆర్ఏతో కలసి ఆ ప్రాంతానికి వెళ్లి పరిశీలించగా, క్వారీ ప్రాంతంలో జేసీబీ కనిపించింది. ఈ సమయంలో జేసీబీని ఎందుకు ఉంచారని ప్రశ్నించగా, వైసీపీ నేతలు వీఆర్వోతో వాగ్వాదానికి దిగారు. ఒకనొక సందర్భంలో వీఆర్వోపై గట్టిగా హెచ్చరికలు జారీ చేశారు. మాపై కేసులు పెడితే మీపై కూడా కేసులు పెడతామని బెదిరించారు. వీఆర్వో పోలీసులకు, తహసీల్దార్‌కు ఫోన్‌లో సమాచారం ఇచ్చి పోలీస్ స్టేషన్‌కు జేసీబీని తరలించారు.

అధికారుల తీరుపై విమర్శలు

రెడ్ జోన్ ప్రాంతంలో ఇసుక తవ్వకాలు చేపట్టడానికి అనుమతులు లేవని చెబుతున్న అధికారులు పాపవినాశనం క్వారీలో పట్టుకున్న జేసీబీని పోలీస్ స్టేషన్‌కు తరలించినా ఎలాంటి చర్యలు తీసుకోకపోవటం పలు విమర్శలకు తావిస్తోంది. విషయం పక్కదారి పట్టించేలా అధికారుల తీరు ఉందని బహిరంగంగా చర్చించుకుంటున్నారు. జిల్లా స్థాయి అధికారులు స్పందించి పాపవినాశనం క్వారీలో అక్రమ ఇసుక తవ్వకాలు జరుగకుండా చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

రైతు సేవ కేంద్రంలో నమోదైన తేమ శాతమే ఫైనల్

- కలెక్టర్ డీకే బాలాజీ
- ఘంటసాల మండలంలో ధాన్యం కళ్లాల పరిశీలన


లంకపల్లిలో ప్రధాన రహదారి వెంబడి ఆరబోసిన ధాన్యాన్ని పరిశీలించి రైతులతో మాట్లాడుతున్న కలెక్టర్ బాలాజీ

ఘంటసాల, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి) : రైతు సేవా కేంద్రాల్లో నమోదు చేసిన తేమ శాతమే ఫైనల్ అని, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని కృష్ణా జిల్లా కలెక్టర్ డికె.బాలాజీ రైతులకు హామీ ఇచ్చారు. ఆదివారం ఘంటసాల మండలంలోని లంకపల్లి, పూషడం, దేవరకోట, మాజేరు గ్రామాల్లో కలెక్టర్ పర్యటించారు. లంకపల్లి గ్రామంలో ప్రధాన రహదారి వెంబడి ఆరబెట్టి ఉన్న ధాన్యాన్ని పరిశీలించి కలెక్టర్ రైతులతో మాట్లాడారు. ధాన్యం కొనుగోళ్ల విషయంలో సమస్యలు ఏమైనా ఉన్నాయా? అని రైతులను అడిగి తెలుసుకున్నారు. పూషడం, దేవరకోట గ్రామంలో రైతులతో మాట్లాడారు. రైతు సంఘ నాయకులు వేమూరి రత్నగిరిరావు, హనుమానుల సురేంద్ర నాథ్ బెనర్జీలు ధాన్యం కొనుగోళ్ల విషయంలో రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను కలెక్టర్‌కు వివరించారు. అచ్చెంపాలెం గ్రామసర్పంచ్ గాజుల నాగ శ్రీనివాసరావు తన ధాన్యానికి సంబంధించి గోనె సంచులు ఇప్పించాలంటూ కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, సమస్యను పరిష్కరించాలని అధికారులకు సూచించారు.

నాలుగేళ్లుగా ఈ-క్రాప్ చేయటం లేదని కలెక్టర్‌కు సర్పంచ్ ఫిర్యాదు

నాలుగేళ్లుగా తమ గ్రామంలో ఈ-క్రాప్ నమోదు చేయటం లేదని అచ్చెంపాలెం గ్రామ సర్పంచ్ గాజుల నాగ శ్రీనివాసరావు కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ఈ-క్రాప్ చేయకపోవటం వల్ల పండిన పంటను అందిన కాడికి అమ్ముకుని సొమ్ము చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. ఈ విషయమై స్పందించిన కలెక్టర్ వ్యవసాయ శాఖ అధికారులను ప్రశ్నించారు. ఏవో మురళీకృష్ణ సమాధానమిస్తూ ఈ -క్రాప్ చేశామని కలెక్టర్‌కు వివరిస్తుండగా, సర్పంచ్ గాజుల శ్రీనివాసరావు కల్పించుకుని నాలుగేళ్లుగా తన పొలానికే ఈ-క్రాప్ జరగలేదని, తనతోపాటు ఎంతో మంది రైతుల పంటలు కూడా ఈ-క్రాప్ నమోదు చేయలేదని తెలిపారు. దీంతో కలెక్టర్ అధికారులను ఆదేశిస్తూ గ్రామంలో ఎంత మందికి ఈ-క్రాప్ చేశారు, ఈ -క్రాప్ ఎందువల్ల చేయలేదని, ఎన్ని సంవత్సరాల నుంచి ఈ -క్రాప్ నమోదు చేయలేదో నివేదిక ఇవ్వాలని ఆదేశించారు.

రోడ్డుకు నిధులు మంజూరు చేయండి

పూషడం గ్రామానికి వచ్చే రోడ్డు అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని గ్రామసర్పంచ్ అంకం మారుతిరావు కలెక్టర్‌కు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖాధికారి ఎస్.పద్మావతి పాల్గొన్నారు.



ఇంద్రకీలాద్రిపై భక్తుల రద్దీ

వన్‌టౌన్, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి) : దుర్గామల్లేశ్వర దేవస్థానం ఆదివారం భక్తులతో కిటకిటలాడింది. కుంకుమార్చన, శ్రీచక్ర నవావరణార్చన, చండీహోమం, ఖడ్గమాల, తదితర ఆర్జిత సేవల్లో భక్తులు పాల్గొన్నారు. వేద పండితులు, అర్చకులు సూర్యోపాసన సేవ నిర్వహించారు. సూర్యనారాయణ మూర్తికి ప్రత్యేక అర్చనలు చేశారు.

దుర్గమ్మను దర్శించుకున్న నందమూరి రామకృష్ణ



స్వర్గీయ ఎన్టీ రామారావు కుమారుడు రామకృష్ణ ఆదివారం రాష్ట్ర గౌడ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి గురుమూర్తితో కలిసి ఇంద్రకీలాద్రిపై దుర్గమ్మను దర్శించుకున్నారు. అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతించి దర్శనం అనంతరం శేషవస్త్రం, ప్రసాదం, చిత్రపటం అందజేశారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ, గత పాలకుల వైఫల్యాలు రాష్ట్రానికి శాపంగా మారాయని, కూటమి ప్రభుత్వం సమగ్ర అభివృద్ధికి అడుగులు వేయటం ముదావహమన్నారు. ప్రజలందరి విశ్వాసం, మద్దతుతో రాష్ట్రం తిరిగి స్వర్ణాంధ్రప్రదేశ్‌గా మారుతుందన్న ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో వీరంకి వెంకటగురుమూర్తి, పి.ఈశ్వర్, శొంఠి శివరామప్రసాద్, వల్లూరి కిరణ్, సాయిజ్యోతి తదితరులు పాల్గొన్నారు.



పశ్చిమ బైపాస్ రోడ్డుపై రైతుల ఆందోళన, అడ్డుకున్న పోలీసులు

పశ్చిమ బైపాస్‌పై రైతుల నిరసన!

- విద్యుత్ స్తంభాల ఏర్పాటు పనుల అడ్డగింత
- అదుపులోకి తీసుకున్న పోలీసులు

విజయవాడ రూరల్, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి) : పశ్చిమ బైపాస్ నిర్మాణ పనుల్లో భాగంగా పంట పొలాల్లో జరుగుతున్న విద్యుత్ హైటెన్షన్ వైర్ల డైవర్షన్ పనులను నిరసిస్తూ విజయవాడ రూరల్ మండలం జక్కంపూడి గ్రామ రైతులు ఆందోళనను ఉధృతం చేశారు. ఆదివారం స్తంభాల ఏర్పాటు పనులను అడ్డుకునేందుకు ప్రయత్నించారు. ఈ క్రమంలో పోలీసులు వారిని అడ్డుకున్నారు. గొల్లపూడి నుంచి చిన్న అవుటపల్లి వరకు పలు గ్రామాలను కలుపుకుని పశ్చిమ బైపాస్ నిర్మాణ పనుల్లో భాగంగా రోడ్డు ఎత్తు పెరగడంతో విద్యుత్ హైటెన్షన్ వైర్లు భారీ వాహనాలకు తాకే ప్రమాదం ఉండటంతో కాంట్రాక్ట్ సంస్థ వైర్ల డైవర్షన్ పనులను చేపట్టింది. రెండునెలలుగా జరుగుతున్న పనుల్లో పలుచోట్ల పంట పొలాల్లో కొత్తగా హైటెన్షన్ వైర్లకు సంబంధించి విద్యుత్ స్తంభాలను కాంట్రాక్ట్ సంస్థ ఏర్పాటు చేస్తోంది. అయితే అనుమతి లేకుండా తమ భూముల్లో స్తంభాల ఏర్పాటు పనులు చేపడుతున్నారంటూ రైతులు 20 రోజులుగా ఆందోళన చేస్తున్నారు. దీనిలో భాగంగా ఆదివారం జక్కంపూడి పంచాయతీ పరిధిలోని పొలాల్లో స్తంభాల ఏర్పాటు పనులు అడ్డుకునేందుకు ప్రయత్నించారు. అప్పటికే అక్కడ మోహరించిన కొత్తపేట సీఐ కొండలరావు సిబ్బంది ఆందోళనకారులను స్టేషన్‌కు తరలించి అనంతరం విడిచిపెట్టారు.

కూటమి విజయంతో కాపుల సత్తా రుజువైంది

- వనసమారాధనలో సినీనటుడు పృథ్వీరాజు



మాట్లాడుతున్న పృథ్వీరాజు

హనుమాన్‌జంక్షన్, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి) : గత ఎన్నికల్లో కూటమి ప్రభుత్వాన్ని కాపుల సత్తా ఏమిటో రుజువు చేశారని సినీ నటుడు బాలిరెడ్డి పృథ్వీరాజు అన్నారు. ఆదివారం జంక్షన్‌లో నిర్వహించిన కాపు వన సమారాధనలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. రాజకీయంగా కాపులు వెనుకబడి ఉన్నారన్నారు. కూటమి విజయంతో కాపులకు ఒక ఊపు వచ్చిందని.. ఇదే ఊపును కొనసాగించాలన్నారు. మానవత రాష్ట్ర అధ్యక్షుడు మారుబోయిన కోటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సభలో ఏలూరు ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణ, మాజీ ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు, ఆర్టీసీ విజయవాడ రీజనల్ చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు, అను హాస్పటల్ చైర్మన్ గాజుల రమేష్, వైసీపీ నేత దుట్టా రామచంద్రరావు, రాష్ట్ర తూర్పు కాపు సంఘం డైరక్టర్ లావేటి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



స్వాములకు భోజనం వడ్డిస్తున్న ఫరూఖ్ షుబ్లీ

వెల్లివిరిసిన మత సామరస్యం

పాయకాపురం, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి) : కండ్రిక కాలనీలో మత సామరస్యం వెల్లివిరిసింది. మైనార్టీ హక్కుల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో కాలనీలోని సాయిబాబా ఆలయంలో ఆదివారం స్వాములు, భవానీలకు చద్ది(భోజనం) ఏర్పాటు చేశారు. 150 మంది అయ్యప్ప, భవానీ మాలధారులు హాజరయ్యారు. కులమతాలకు అతీతంగా స్వాములు మైనార్టీ నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఫరూఖ్ షుబ్లీ మాట్లాడుతూ, ప్రజలు శాంతి మార్గంలో పయనించాలని సూచించారు. కార్యక్రమ ఏర్పాటుకు సహకరించిన గురుస్వాములు, అప్పారావు, పరుచూరి రాములకు ధన్యవాదాలు తెలిపారు.

ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌కు బ్రెయిన్ ఫీడ్ అవార్డు



అవార్డు అందుకుంటున్న పాఠశాల డైరెక్టర్ పరిమి పవన్ చంద్

ప్రసాదంపాడు, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి) : 'ఈటీ టెక్ ఎక్స్ స్కూల్ ఎక్స్‌లెన్సీ అవార్డు 2024-25'లో ఢిల్లీ పబ్లిక్ స్కూల్ బ్రెయిన్ ఫీడ్ అవార్డు కైవసం చేసుకుందని పాఠశాల డైరెక్టర్ పరిమి పవన్ చంద్ అన్నారు. బ్రెయిన్ ఫీడ్ మ్యాగజైన్ డైరెక్టర్స్ నుంచి ఆయన అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా పవన్‌చంద్ మాట్లాడుతూ, ఉన్నత ప్రమాణాలతో ఉత్తమ ఫలితాలను సాధించినందుకు లభించిన ఈ అవార్డు భవిష్యత్తులో మరిన్ని విద్యా, వైజ్ఞానిక, క్రీడ, సాంస్కృతిక రంగాల్లో అత్యుత్తమ ఫలితాలకు ప్రోత్సాహరంగా ఉంటుందన్నారు. పాఠశాల డైరెక్టర్ కడియాల ప్రవీణ్ కుమార్, అకడమిక్ డైరెక్టర్ డేవిడ్ రాజ్, ప్రిన్సిపాల్ ఎం.ఎస్ భవనేశ్వరన్, వైస్ ప్రిన్సిపాల్ సంజయ్ భాటియాలు ఉపాధ్యాయులు, విద్యార్థులను అభినందించారు.



'కృష్ణవేణి సంగీత నీరాజనం' కార్యక్రమంలో భాగంగా ఇంద్రకీలాద్రి కళావేదికపై సంగీత కచేరీలు నిర్వహిస్తున్న పలు రాష్ట్రాలకు చెందిన కళాకారులు

సంగీత నీరాజనం..



డాక్టర్ శేషులత, విశ్వనాథ శిష్యుల బృందగానం



హంస నాగరాజన్ | పార్థసారథి గానం | నేన్మార్ బ్రదర్స్ నాదస్వరం

పులకించిన కృష్ణా తీరం!

విజయవాడ కల్చరల్, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి) : సంగీత ప్రియులకు మధురానుభూతి కలిగించిన 'కృష్ణవేణి సంగీత నీరాజనం' రసానుభూతిని కలిగించి సంగీత సాగరంలో మునకలు వేయించింది. భారత పర్యాటక మంత్రిత్వశాఖ, ప్రభుత్వ సాంస్కృతిక మంత్రిత్వ శాఖ, పర్యాటక సంస్థల సంయుక్త అధ్వర్యంలో నిర్వహిస్తున్న 'కృష్ణవేణి సంగీత నీరాజనం' కార్యక్రమంలో భాగంగా తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ఆదివారం సంగీత కచేరీలు నిర్వహించారు. కచేరీ ప్రారంభం ఎన్.సి.హెచ్.పార్థసారధి గానంతో జరిగింది. డాక్టర్ శేషులత, విశ్వనాథ శిష్యులు బృందగానం ద్వారా ముక్తిప్రియరాగంలో ఆదితాళంతో 'ఏమయ్యా రామయ్య' పాటకు జీవం పోశారు. అలాగే మాలవ రాగంలో ఆదితాళంతో 'రామ రామయ్య' అనే భక్త రామదాసు కీర్తనతో భక్తి భావాన్ని రేకెత్తించారు. కామకోటి పీఠాధిపతి ఆస్థాన సంగీత విద్వాంసుడు వినయ్ శౌర్య కైవార తాతయ్య రచన 'శ్రీగణాధిపా'...ను గంభీర నాట రాగంలో, ఖండచాపు తాళంలో ఆలపించి శ్రోతలను మైమరిపించారు. చెన్నైకు చెందిన నందిక, దీపికలు 'శివ శివయనరాదా' అనే కీర్తనను స్వరాల సవ్వడితో అద్భుతంగా వినిపించారు. ప్రముఖ మాండలిన్ వాద్యకళాకారుడు ఎస్.ఎం.సుభాని ముత్తుస్వామి దీక్షితార్ రచన 'వాతాపి గణపతిం భజే' (హంసధ్వని రాగం, ఆదితాళం)ను మాండలిన్ వాయిద్యంతో అలరించారు. చెన్నైకి చెందిన విఘ్నేష్ ఈశ్వర్, మల్లాది బ్రదర్స్, మల్లాది సూర్యనారాయణ గాత్ర త్రయం తమ గానంలో త్యాగరాజ స్వామి కృతులను ఆవిష్కరించగా, మల్లాది రంజని-గాయత్రి ద్వయం మోహనరాగం, ఖండచాపు తాళంలో 'సకలేంద్రియములారా'ను గానం చేసి ప్రశంసలు అందుకున్నారు. రీతిగౌళ రాగంలో 'పీ పద్య ధ్యానము కలిగిన నాది నిత్యానందం'ను ఆలపించారు. తదుపరి నాదస్వరం నేన్మార్ బ్రదర్స్ తమ విన్యాసంతో ప్రేక్షకుల హృదయాలను హత్తుకున్నారు. తచ్చూరు సింగరాచార్యులపై వై.ఎస్.బాలసుబ్రమణ్యం సాహిత్య సంగతులపై ప్రసంగించారు. సంగీత సంగతి, సాహిత్య భావ సంగతి సంవాద సంగతిల విశిష్టతను సవివరంగా వినిపించారు. కనకదుర్గాదేవి కొండపైకి ప్రతిధ్వనించినట్టు అనిపించింది. గాయకులు దేవీ కృతులు ఆలపించి, భక్తి, సంగీతం కలిసి మేళవించిన అద్భుత ప్రదర్శన అందించారు. కళాకారులను దుర్గామల్లేశ్వర స్వామి దేవస్థానం అధికారులు, ప్రధాన అర్చకులు సన్మానించి సత్కరించారు.

దేశవ్యాప్తంగా ఎన్టీఆర్ సినీ వజ్రోత్సవాలు

- విడతల వారీగా నిర్వహణకు ఏర్పాట్లు
- ఉత్సవ కమిటీ చైర్మన్ టీడీ జనార్దన్



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న టీడీ జనార్దన్

పెనమలూరు, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి) : ఎన్టీఆర్ తొలి సినిమాకు 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఆయన పేరున దేశవ్యాప్తంగా వజ్రోత్సవాలు నిర్వహిస్తున్నట్టు వేడుకల కమిటీ చైర్మన్ టీడీ జనార్దన్ తెలిపారు. ఆదివారం పోరంకిలో విలేకరుల సమావేశంలో ఉత్సవాల వివరాలను ప్రకటించారు. ఈ సందర్భంగా జనార్దన్ మాట్లాడుతూ, 1949 నవంబరు 24న విడుదలైన 'మనదేశం' సినిమాతో ప్రారంభమైన ఎన్టీఆర్ సినీ జీవితం అప్రతిహతంగా కొనసాగిందని పేర్కొన్నారు. ఎన్టీఆర్ శత జయంతి వేడుకల వలే ఈ వేడుకలను కూడా నిర్వహించనున్నట్టు తెలిపారు.

ఉత్సవాలకు సినీ, రాజకీయ ప్రముఖులు

ఉత్సవాలకు ముఖ్యమంత్రి చంద్రబాబు, మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, బీజేపీ నాయకురాలు పురందేశ్వరి, ఎన్టీఆర్ కుటుంబసభ్యులు హాజరవుతారని తెలిపారు. సినిమా కుటుంబానికి చెందిన అతిథులు జయప్రద, ప్రభ, దగ్గుబాటి కుటుంబసభ్యులు, కృష్ణ కుటుంబం నుంచి ఆదిశేషగిరిరావు, చిరంజీవి కుటుంబసభ్యులు హాజరవుతారన్నారు. సినీ, రాజకీయరంగాల్లో ప్రపంచ ఖ్యాతి గాంచిన ఎన్టీఆర్ సినిమా వజ్రోత్సవ వేడుకలను నిర్వహించడం తెలుగుజాతికి గర్వకారణమన్నారు.

● విడతలవారీగా వివిధ రాష్ట్రాల్లోని అనేక పట్టణాల్లో.. హైదరాబాద్, చెన్నై, బెంగళూరు తదితర పట్టణాల్లో ఉత్సవాలు వైభవంగా నిర్వహించనున్నట్టు తెలిపారు. వజ్రోత్సవ వేడుకలకు ఎన్టీఆర్ కుటుంబసభ్యులు పూర్తి సహకారం అందిస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు అనుమోలు ప్రభాకరరావు, వెలగపూడి శంకర బాబు, మారుపూడి ధనకోటేశ్వరరావు, వీరంకి గురుమూర్తి, కోయ ఆనంద్ ప్రసాద్, సూదిమళ్ల రవీంద్ర, అంగిరేకుల మురళి, శొంఠి శివరాంప్రసాద్, సంగెపు రంగారావు, పీతా గోపీచంద్, ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



అల్లూరి విగ్రహావిష్కరణలో కేంద్ర సహాయమంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ, రాష్ట్ర మంత్రులు కొల్లు రవీంద్ర, పార్థసారథి

మహోజ్వల శక్తి అల్లూరి

- విగ్రహావిష్కరణ సభలో కేంద్రమంత్రి శ్రీనివాసవర్మ

కాటూరు(ఉయ్యూరు), డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి) : స్వాతంత్ర్య పోరాటంలో అల్లూరి సీతారామరాజు మహోజ్వల శక్తి అని కేంద్ర సహాయమంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ కీర్తించారు. ఉయ్యూరు మండలం కాటూరు గ్రామపంచాయతీ పరిధి రాజుపేటలో బోరుకాటి రామరాజు జ్ఞాపకార్థం ఆయన సతీమణి బోరుకాటి జయప్రద ఆధ్వర్యంలో రత్నాగ్రూప్ ఫౌండర్, చైర్మన్ చిందా వెంకటేశ్వర్లు రాజు ఏర్పాటుచేసిన అల్లూరి సీతారామరాజు విగ్రహాన్ని మంత్రులు కొల్లు రవీంద్ర, కొలుసు పార్థసారథి, పెనమలూరు ఎమ్మెల్యే బోడె పప్రాద్, ఇతర ప్రముఖులతో కలిసి ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శ్రీనివాసవర్మ మాట్లాడుతూ, సాయుధపోరాటం ద్వారానే ఆంగ్లేయుల నుంచి దేశానికి విముక్తి అని గిరిజనులను చైతన్యపరచిన సమరయోధుడు, మన్యం వీరుడు అల్లూరి అన్నారు. స్వాతంత్రం కోసం ప్రాణత్యాగం చేసిన సీతారామరాజు విగ్రహాన్ని భీమవరంలో ప్రధాని నరేంద్రమోదీ ఆవిష్కరించి అల్లూరి కీర్తి ప్రతిష్టలు ప్రపంచానికి చాటారన్నారు. మంత్రి రవీంద్ర మాట్లాడుతూ, రాజు పేటలో అలూరి విగ్రహం ఏర్పాటుచేయడం అభినందనీయమన్నారు. అల్లూరిది నిస్వార్థ పోరాటమని మంత్రి సారథి కొనియాడారు. దేశం కోసం అల్లూరి పోరాటం స్ఫూర్తిదాయకమని బోడె ప్రసాద్ అన్నారు. విజయవాడలో దివంగత సినీహీరో కృష్ణంరాజు విగ్రహం ఏర్పటుచేయనున్నట్టు ఆయన సతీమణి శ్యామలాదేవి అన్నారు. అనంతరం అల్లూరి మనవడు శ్రీరామరాజును సత్కరించారు. కార్యక్రమంలో టీడీపీ నేత కొనకళ్ల బుల్లయ్య, క్షత్రియసేవా సంఘం చైర్మన్ పీవీ గిరి, యపీఏ సభాపతి రఘురామ కృష్ణంరాజు, సోము వీర్రాజు, అప్పలరాజు, బోరుకాటి ప్రసాద్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

వార్డు కార్యదర్శులకు పదోన్నతులు కల్పించాలి

- ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు సూర్యనారాయణ



మాట్లాడుతున్న సూర్యనారాయణ

కృష్ణలంక, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి) : గత ప్రభుత్వం జారీ చేసిన ఉద్యోగ నోటిఫికేషన్‌లో వార్డు పారిశుధ్య, పర్యావరణ కార్యదర్శి ఉద్యోగాన్ని టెక్నికల్ పోస్టుగా చూపి ఉద్యోగుల ఆశలపై నీళ్లు చల్లిందని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కె.ఆర్.సూర్యనారాయణ అన్నారు. కృష్ణలంక మెట్లబజారులోని వాసవి సేవా సంఘ భవన్‌లో ఆదివారం జరిగిన వార్డు పారిశుధ్య, పర్యావరణ కార్యదర్శుల సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సూర్యనారాయణ మాట్లాడుతూ, పై పోస్టుకు గత ప్రభుత్వం నోటిఫికేషన్‌లో జాబ్‌కు అర్హత సైన్స్‌లో డిగ్రీ లేదా ఎన్విరాన్‌మెంట్ ఇంజినీరింగ్, అంతకంటే ఎక్కువ వుండాలని తెలిపిందన్నారు. అలాగే శిక్షణలో టెక్నికల్, హుందా గల ఉద్యోగమని ఊదరగొట్టారన్నారు. పేరు గొప్ప ఊరు దిబ్బ అన్న చందంగా వుందని మండిపడ్డారు. అత్యధిక మహిళా ఉద్యోగులు (మహిళా పోలీసులు మినహా) వున్న ఉద్యోగం వార్డు పారిశుధ్య, పర్యావరణ కార్యదర్శి మహిళా కార్యదర్శులు అని చూడకుండా, ఎటువంటి రక్షణ కల్పించకుండా ఉదయం 5 గంటలకే బెదిరింపులతో రప్పిస్తూ పబ్లిక్ హాలిడేస్, ఫెస్టివల్ హాలిడేస్ లేకుండా రోజుకు 10 గంటలకు పైగా రోడ్ల వెంబడి, చెత్తకుప్పల వెంబడి, కాలువల వెంబడి తిప్పారన్నారు. ప్రస్తుతం అదే విధానం కొనసాగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. కొందరు ఉద్యోగులు వత్తిడి తట్టుకోలేక ఆత్మహత్యలకు పాల్పడ్డారన్నారు. లీడ్ వర్కర్ పనులను చేయిస్తూ ఉన్నత విద్యను అవమానించారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఉద్యోగుల సమస్యలను పరిష్కరించి పదోన్నతులు కల్పించాలని, జీవో 423ను రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.రమేష్, పారిశుధ్య, పర్యావరణ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

సీఆర్డీఏ డిజైన్‌పై ప్రజల ఓటింగ్ వారం పొడిగింపు

వన్‌టౌన్, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి) : ఏపీ సీఆర్డీఏ ప్రాజెక్టు ఆఫీసు డిజైన్‌పై ప్రజల ఓటింగ్ మరో వారం రోజులు పొడిగించినట్టు సీఆర్డీఏ కమిషనర్ కె.భాస్కర్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రాజెక్టు ఆఫీసు బిల్డింగ్ ఎలా ఉండాలన్నదానిపై అధికారులు వెబ్‌సైట్ ద్వారా నవంబరు 30 నుంచి డిసెంబరు 6వ తేదీ వరకు నిర్వహించగా ప్రజల నుంచి మంచి స్పందన వచ్చిందని తెలిపారు. అయితే మరింత మందిని ఈ కార్యక్రమంలో భాగస్వాములను చేసేందుకు మరో 7 రోజుల పాటు ఓటింగ్ కల్పించినట్టు పేర్కొన్నారు. ఈనెల 14వ తేదీ వరకు ప్రజలు వారి అభిప్రాయాలను తెలపవచ్చన్నారు.

పూర్ణాహుతితో ముగిసిన షష్టి కల్యాణ మహోత్సవాలు

మోపిదేవి, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి) : మోపిదేవి సుబ్రహ్మణ్యేశ్వరస్వామి షష్టి కల్యాణ మహోత్సవాలు ఆదివారం మహాపూర్ణాహుతి, ద్వాదశ ప్రదక్షిణలతో వైభవంగా ముగిశాయి. మహోత్సవాల్లో భాగంగా ఉదయం స్వామి వారికి ప్రాతాహ్ కాల్చారన, గోపూజ, నిత్యహోమం, బలిహరణ, పంచామృత స్నపన, వసంతోత్సవం శాస్త్రోక్తంగా జరిపారు. అర్చక బృందం వేదమంత్రోచ్చరణల నడుమ మహాపూర్ణాహుతిని ఆలయ ఈవో దాసరి శ్రీరామ వరప్రసాదరావు పూర్తి గావించారు. స్వామి, అమ్మవార్లను శేషవాహనంపై ఆశీనులను గావించి పురవీధుల్లో గ్రామోత్సవం నిర్వహించారు. పుర ప్రజలు కొబ్బరికాయలు, పసుపు, కుంకుమ సమర్పించి స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ పర్యవేక్షకులు బొప్పన సత్యనారాయణ ఆధ్వర్యంలో సహాయక ఉద్యోగులు భక్తులకు అవసరమైన ఏర్పాట్లు పర్యవేక్షించారు. కానుకల లెక్కింపు ఈనెల 11వ తేదీన నిర్వహించనున్నట్లు ఆలయ ఈవో తెలిపారు.

ఎంఎస్‌ఎంఈతో పేద వర్గాల అభివృద్ధి

- కార్పొరేషన్ చైర్మన్ శివశంకర్



మాట్లాడుతున్న శివశంకర్

వన్‌టౌన్, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి) : కేంద్ర ప్రభుత్వం అమలుచేస్తున్న మైక్రో, స్మాల్, మీడియం ఎంటర్‌ప్రైజెస్ (ఎంఎస్ఎంఈ) పథకం పేద, మధ్యతరగతి వర్గాల అభివృద్ధికి ఎంతగానో ఉపయోగపడుతుందని ఏపీ ఎంఎస్ఎంఈ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ తిమ్మారెడ్డి శివశంకర్ అన్నారు. గాంధీనగర్‌లోని ఓ హోటల్‌లో ఆదివారం మెగాసేన, ఉమ్మడి కృష్ణాజిల్లా చిరంజీవి యువత, జనసైనికుల ఆధ్వర్యంలో ప్రభుత్వ సహకారంతో 'నిరుద్యోగ యువత-పారిశ్రామికవేత్తలు' అంశంపై అవగాహన సదస్సు జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన శివశంకర్ తొలుత అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ప్రతి ఒక్కరికీ ఎంఎస్ఎంఈపై అవగాహన ఉండాలన్నారు. పరిశ్రమలు ఏర్పాటు చేయాలనే ఆలోచన ఉన్నవారికి ముందుగా పూర్తి అవగాహన ఉండాలన్నారు. ఎంఎస్ఎంఈ పథకం ద్వారా పరిశ్రమలు ఏర్పాటు చేసేవారికి కేంద్రం రుణాలు మంజూరు చేయటంతో పాటు శిక్షణ, మౌలిక సదుపాయాలు కల్పిస్తుందన్నారు. పథకం గురించి ప్రజల్లోకి తీసుకువెళ్లాలని కోరారు. కృషి, పట్టుదల, ఆలోచన ఉన్నప్పుడే అనుకున్న రంగంలో ముందుకు వెళతామని చెప్పారు. ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ, మహిళలకు ఈ పథకం ఎంతగానో ఉపయోగపడుతుందని, వీరికి 35 శాతం సబ్సిడీని కేంద్రప్రభుత్వం కల్పిస్తుందన్నారు. దళిత బహుజన అధ్యక్షుడు మేళం భాగ్యారావు మాట్లాడుతూ, ఎంఎస్ఎంఈ పథకం ద్వారా పరిశ్రమలు ఏర్పాటు చేసేవారికి వైసీపీ ప్రభుత్వంలో సరైన సహకారం అందలేదన్నారు. తొలుత సొంత నిధులతో చిన్న పరిశ్రమలు నెలకొల్పిన పలువురు తమ అభిప్రాయాలను వెల్లడించి, సందేహాలను నివృత్తి చేసుకున్నారు. కార్యక్రమంలో నిర్వాహకులు ఎల్.ఎస్.ప్రసాద్, ఎస్.కె.ప్రసాద్, ఈ.ఎస్.బాబు, తదితరులు పాల్గొన్నారు.

16 నుంచి ట్యాలీప్రైమ్ కోర్సులో ఉచిత శిక్షణ

ఉంగుటూరు, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి) : డాక్టర్ బీవీ రాజు ఫౌండేషన్, శ్రీవిష్ణు ఎడ్యుకేషనల్ సొసైటీ, స్వర్ణభారత్‌ట్రస్ట్‌ల సంయుక్త ఆధ్వర్యంలో సైబర్ గ్రామీణ కంప్యూటర్ శిక్షణా సంస్థలో ఈనెల 16నుంచి ట్యాలీప్రైమ్ కోర్సులో ఉచిత శిక్షణ తరగతులు ప్రారంభిస్తున్నట్టు సంస్థ ఇన్‌చార్జి జి.అంకమ్మరావు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ, ప్రైవేటురంగ సంస్థల్లో ఫైనాన్షియల్ అకౌంటింగ్ సెక్టార్‌లో ట్యాలీప్రైమ్ కోర్సు పూర్తి చేసిన అభ్యర్థులకు మెరుగైన ఉద్యోగ, ఉపాధి అవకాశాలున్నాయన్నారు. ఇప్పటివరకు తమ సంస్థద్వారా 91బ్యాచ్‌ల్లో 2851 మంది యువతకు శిక్షణ ఇవ్వగా 1413 మందికి 41ప్రముఖ కంపెనీల్లో ప్లేస్‌మెంట్లు లభించాయన్నారు. ఈ కోర్సులో శిక్షణపొందేందుకు బీకామ్, ఎంకామ్, బీబీఏ, ఎంబీఏ చదివి, 18నుంచి 35సం.ల మధ్య వయసు వుండి ఆంధ్ర, తెలంగాణా రాష్ట్రాలకు చెందిన యువతీయువకులు అర్హులని తెలిపారు. రెండునెలల శిక్షణ కాలవ్యవధితో అభ్యర్థులకు శిక్షణతోపాటు భోజన, వసతి సదుపాయాలు పూర్తిగా ఉచితమని పేర్కొన్నారు. శిక్షణ పూర్తిచేసుకున్న అభ్యర్థులకు ధ్రువీకరణపత్రాలు,ఇ-కోర్సుమెటీరియల్ అందజేయడంతోపాటు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడంలో సంస్థ పూర్తి సహాయ సహకారాలు అందిస్తుందన్నారు. ఉభయ తెలుగురాష్ట్రాల్లోని నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. వివరాలకు 9100033552, 9440630051 నెంబర్లలో సంప్రదించాలని అంకమ్మరావు సూచించారు.



ట్రోఫీ అందుకుంటున్న విజేత కెప్టెన్ అభిలాష్

ఎల్ఐసీ ఉద్యోగుల క్రికెట్ విజేత జీవీఎస్ మణి ఎలెవన్

విజయవాడ స్పోర్ట్స్, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి) : ఆంధ్ర లయోలా కళాశాల ప్రాంగణంలో నాలుగువారాలుగా సెలవురోజుల్లో జరుగుతున్న మచిలీపట్నం ఎస్ఎఫ్ఐఎఫ్‌ఎడబ్ల్యుఐ డివిజన్ ఆధ్వర్యంలో ఎల్ఐసీ ఉద్యోగుల క్రికెట్(కామ్రేడ్ ఎస్‌డబ్ల్యు కల్విత్ సెంటినరీ మెమోరియల్) ఫైనల్ జీవీఎస్ మణి ఎలెవన్ టీమ్ దండావతి ఎలెవన్‌పై 65 పరుగుల తేడాతో ఘన విజయం సాధించి ట్రోఫీని వశం చేసుకుంది. మచిలీపట్నం సీనియర్ డివిజనల్ మేనేజర్ జి.సుధాకర్‌బాబు కెప్టెన్ అభిలాష్(గుంటూరు సిటీ-1 బ్రాంచ్ డెవలప్‌మెంట్ ఆఫీసర్)కు ట్రోఫీని అందజేశారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐఎఫ్‌డబ్ల్యుఐ ప్రతినిధులు ఎం.సురేష్‌బాబు, ఎన్.శ్రీనివాసరావు, ఉమామహేశ్వరరావు, ప్రతాపరెడ్డి, మచిలీపట్నం ఎస్‌బీఏ మాగంటి కృష్ణప్రభులు పాల్గొన్నారు.

కృష్ణాలో ప్రశాంతంగా ఎన్ఎంఎంఈ పరీక్షలు

మచిలీపట్నం టౌన్ : ఎన్ఎంఎంఎస్ పరీక్షలు కృష్ణాజిల్లాలో ప్రశాంతంగా జరిగాయి. మూడు డివిజన్‌ల పరిధిలోని 18 పరీక్షా కేంద్రాల్లో 3760 మంది అభ్యర్థులకు 3402 మంది ఎనిమిదో తరగతి విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా 358 మంది గైర్హాజరయ్యారు. మచిలీపట్నంలో ఎనిమిది పరీక్షా కేంద్రాల్లో 1641 మందికి 1483 మంది హాజరయ్యారు. జిల్లా విద్యాశాఖాధికారి రామారావు మచిలీపట్నంలోని చిలకలపూడి మునిసిపల్ హైస్కూలు, నిర్మల పాఠశాలలో పరీక్షా కేంద్రాలను సందర్శించారు. పరీక్షల అసిస్టెంట్ కమిషనర్ డేవిడ్‌రాజు మచిలీపట్నం రాంజీ ప్రభుత్వ ఉన్నత పాఠశాల్లో పరీక్షా కేంద్రాలను సందర్శించారు. గుడివాడలోని 6 పరీక్షా కేంద్రాల్లో 1107 మంది అభ్యర్థులకు 992 మంది హాజరయ్యారు. ఉయ్యూరులో నాలుగు పరీక్షా కేంద్రాలలో 1012 మందికి 927 మంది హాజరయ్యారు.

బ్రాయిలర్ ధరలు

అమరావతి (రూ.లలో)

బ్రాయిలర్ బర్డ్	104, 112, 123
చికెన్ విత్ స్కిన్	200
చికెన్ స్కిన్‌లెస్	210

నెక్ కోడిగుడ్డు ధర (100)

విజయవాడ జోన్ రైతు ధర రూ.620



డ్రైనేజీని శుభ్రం చేస్తున్న రెడ్ వలంటీర్లు

రెడ్ వలంటీర్ల శ్రమదానం

గన్నవరం, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి): ప్రతి ఆదివారం ఓ గ్రామంలో పారిశుధ్య పనులు, డ్రెయినేజీలు శుభ్రం చేస్తూ గ్రామాల పరిశుభ్రతలో భాగస్వాములవుతున్న రెడ్ వలంటీర్లు అభినందనీయులని సామాజిక కార్యకర్త లంకా గంగాధర్ అన్నారు. సావరగూడెంలో పుచ్చలపల్లి సుందరయ్య రెడ్ వలంటీర్ల ఆధ్వర్యంలో ఆదివారం డ్రెయినేజీలను శుభ్రం చేసి పిచ్చి మొక్కలను తొలగించారు. రెడ్ వలంటీర్లు ఎంఎన్ బ్రహ్మాచారి, కళ్లం వెంకటేశ్వరరావు, మల్లంపల్లి ఆంజనేయులు, మిరప నాగేశ్వరరావు, నాగరాజు, తాతబ్బాయి, ఏసుదాసు, కోటయ్య, శ్రీనివాసరావు, సీతారామరాజు పాల్గొన్నారు.



పెదపులిపాకలో రోడ్లను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బోడె ప్రసాద్

శరవేగంగా రోడ్ల నిర్మాణం

● ఎమ్మెల్యే బోడె ప్రసాద్

పెనమలూరు, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి) : నియోజకవర్గంలోని గ్రామాల్లో అవసరమైన చోట మరమ్మతులు చేస్తూ, కొన్ని గ్రామాల్లో నూతన రోడ్లను శరవేగంగా నిర్మిస్తున్నామని ఎమ్మెల్యే బోడె ప్రసాద్ తెలిపారు. ఆదివారం పెదపులిపాక గ్రామంలో ఇటీవల నూతనంగా నిర్మించిన నాలుగు సీసీ రోడ్లను ఆయన ప్రారంభించారు. వీలయినన్ని సీసీ రోడ్లు ఏర్పాటు చేసుకోవడానికి తన వంతు కృషి చేస్తానని, గ్రామాల్లో అవసరమైన చోట కూటమి నాయకులు, పెద్దలు చర్చించుకుని తనవద్దకు రావాలని సూచించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గుంటూరు శ్రీనివాసచౌదరి, టీడీపీ గ్రామ అధ్యక్షుడు మునునూరు శ్రీనివాసరావు, ఎంపీడీవో ప్రణవి, జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి ముప్పా రాజా, టీడీపీ మండల అధ్యక్షుడు కోయ ఆనంద్‌ప్రసాద్, సీనియర్ నాయకులు అనుమోలు ప్రభాకరరావు, మారుపూడి ధనకోటేశ్వరరావు, గుజ్జర్లపూడి బాబురావు, మునునూరు శ్రీధర్, మునునూరు నిర్మల్, గుండిమె నాగమధు పాల్గొన్నారు.



టీడీపీ సభ్యత్వ నమోదులో లంక సురేంద్ర మోహనబెనర్జీ, కలపాల శ్రీధర్, గుండపనేని ఉమా వరప్రసాద్, మండాది రవీంద్ర తదితరులు

వీరవల్లిలో టీడీపీ సభ్యత్వ సమోదు

హనుమాన్‌జంక్షన్‌రూరల్, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి) : వంద రూపాయలు చెల్లించి టీడీపీ సభ్యత్వం తీసుకున్న కార్యకర్తలకు రూ.5లక్షల బీమా వర్తిస్తుందని, కార్యకర్తల కుటుంబాలకు అండగా నిలచేందుకు పార్టీ ఈ కార్యక్రమాన్ని చేపట్టిందని ఆ పార్టీ నాయకుడు లంక సురేంద్ర మోహనబెనర్జీ తెలిపారు. వీరవల్లిలో టీడీపీ నేత కలపాల శ్రీధర్ ఆధ్వర్యంలో ఆదివారం సభ్యత్వ నమోదును నిర్వహించారు. నాయకులు గుండపనేని ఉమావరప్రసాద్, మండాది రవీంద్ర, లంక అజయ్, అమృతపల్లి సూర్యనారాయణ, పిల్లా రామారావు, మేడేపల్లి సురేష్ పాల్గొన్నారు.

మునిసిపల్ అధికారుల సమస్యలను పరిష్కరించాలి

● స్టేట్ మునిసిపల్ కమిషనర్స్ ఎగ్జిక్యూటివ్ కమిటీ డిమాండ్



పెనమలూరులో కమిటీ సమావేశానికి హాజరైన మునిసిపల్ అధికారులు

పెనమలూరు, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్రంలోని అన్ని మునిసిపాలిటీల్లోని అధికారుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేయాలని స్టేట్ మునిసిపల్ కమిషనర్స్ ఎగ్జిక్యూటివ్ కమిటీ డిమాండ్ చేసింది. పెనమలూరులోని ఓ ప్రైవేటు ఫంక్షన్ హాలులో ఆదివారం కమిటీ సమావేశమై వివిధ అంశాలపై చర్చించారు. ఇతర శాఖల నుంచి, విదేశీ సేవల నుంచి డిప్యుటేషన్‌పై వచ్చిన అధికారులను తప్పించినందుకు ప్రభుత్వానికి రాష్ట్ర అధ్యక్షుడు నాగనరసింహరావు కృతజ్ఞతలు తెలిపారు.

అర్బన్ డెవలప్‌మెంటు అథారిటీలో కొత్త పోస్టులను సృష్టించడం చాలా అవసరమని, ఏర్పడిన పోస్టులను మునిసిపల్ అధికారులకు మాత్రమే ఇవ్వాలని ఆయన కోరారు. రెవెన్యూ జనాభాకు అనుగుణంగా మునిసిపాలిటీలను అప్‌గ్రేడ్ చేసేప్పుడు స్టాఫ్ ప్యాటర్న్ ప్రకారం కొత్త పోస్టులను సృష్టించి పోస్టులను భర్తీ చేయాలని కోరారు. ప్రభుత్వం ఏర్పాటు చేసే అన్ని కమిటీల్లో మునిసిపల్ కమిషనర్లను కమిటీల్లో సభ్యులుగా పరిగణించాలని కోరారు. కమిషనర్ల అసోసియేషన్ భవన నిర్మాణానికి రాజధానిలో 500 చదరపు మీటర్ల స్థలాన్ని కేటాయించాలని కోరారు. అమరావతిలో ఇళ్ల నిర్మాణాలలో కమిషనర్లకు ఇళ్ల స్థలాలు కేటాయించి రాజధాని అభివృద్ధిలో భాగస్వామ్యం అయ్యే అవకాశం కల్పించాలని కోరారు. కమిటీ సెక్రటరీ బాలస్వామి, ఉపాధ్యక్షులు భవానీ ప్రసాద్, ఓబులేసు, కోశాధికారి శివారెడ్డి పాల్గొన్నారు.



ఆలయ అభివృద్ధికి విరాళం అందజేస్తున్న రామ్మోహనరావు

సేవా సదనం నిర్మాణానికి విరాళాలు

గన్నవరం, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి) : పాత గన్నవరంలోని లక్ష్మీ తిరుపతమ్మ ఆలయ ఆవరణలో నూతనంగా నిర్మిస్తున్న సేవా సదనం నిర్మాణానికి భక్తులు ఆదివారం రూ.1,00,116 అందజేశారు. కాసనేని సత్యన్నారాయణ, సువర్చలాంబ జ్ఞాపకార్థం వారి కుమారుడు విశాఖపట్నానికి చెందిన రామ్మోహనరావు, సుగుణ దంపతులు రూ.50,116 ఇచ్చారు. కామినేని రామచంద్రరావు, కమలమ్మ జ్ఞాపకార్థం వారి కుమారుడు వెంకట కృష్ణారావు(ఆస్ట్రేలియా) రూ.50వేలు విరాళాలను ఆలయ కమిటీ అధ్యక్షుడు జాస్తి శ్రీధర్‌కు చెక్కుల రూపంలో అందజేశారు. భక్తులందరి సహకారంతో అమ్మవారి వార్షిక కల్యాణం నాటికి సేవా సదనం నిర్మాణాన్ని పూర్తి చేసి అందుబాటులోకి తెస్తామని శ్రీధర్ తెలిపారు. కాసన్నేని నాని, జాస్తి ఫణిశేఖర్, శ్రీనివాసరావు పాల్గొన్నారు.



ఆరెస్ట్ చేసిన వ్యక్తులతో ఎస్సై విశ్వనాథ్

ఆస్పత్రి సిబ్బందిపై దాడి చేసిన ఇద్దరి అరెస్టు

ఉయ్యూరు, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ ఆస్పత్రి సిబ్బందిపై దురుసుగా ప్రవర్తించి, దాడి చేసిన ఇద్దరు యువకులను అరెస్టు చేసి కోర్టులో హాజరుపర్చగా న్యాయాధికారి వారికి 14 రోజుల రిమాండ్ విధించినట్టు ఎస్సై విశ్వనాథ్ ఆదివారం తెలిపారు.

పల్లిపోగు సునీల్, దాసరి సుధీర్‌కుమార్ వారి బంధువును చికిత్స నిమిత్తం శనివారం ప్రభుత్వ వైద్యశాలకు తీసుకొచ్చారు. ఈ సందర్భంగా సిబ్బందిపై దౌర్జన్యం చేశారు. స్టాఫ్ నర్సును అసభ్యంగా దూషించారు. ల్యాబ్ టెక్నీషియన్ బాషా, పోస్టుమార్టం అసిస్టెంట్ జోషి, జనరల్ డ్యూటీ అటెండర్ కరుణాకర్‌పై దాడిచేశారు. ఆస్పత్రి ప్రాంగణంలో గందరగోళం సృష్టించి, విధులకు ఆటంకం కలిగించినట్టు ఆస్పత్రి సిబ్బంది ఇచ్చిన ఫిర్యాదు మేరకు నిందితులను అరెస్టుచేసి కోర్టులో హాజరుపరచినట్టు ఎస్సై తెలిపారు.

మల్లవల్లి గ్రామ సమస్యలు పరిష్కరించండి

● అధికారులకు ఆర్డీవో బాలసుబ్రహ్మణ్యం ఆదేశం

హనుమాన్‌జంక్షన్, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి) : మల్లవల్లి గ్రామ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని మండల అధికారులను ఆర్డీవో బాలసుబ్రహ్మణం ఆదేశించారని బాపులపాడు తహసీల్దార్ వి.నాగభూషణం ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామ ప్రజలు ఇటీవల ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు దృష్టికి పలు సమస్యలను తెచ్చారని ఆయన పేర్కొన్నారు. సమస్యలను పరిష్కరించాలని ఆర్డీవో బాలసుబ్రహ్మణ్యంను ఎమ్మెల్యే ఆదేశించారని తెలిపారు. గ్రామంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు కుంగిపోయి ప్రమాదకరంగా మారిన ఈదుల చెరువుగట్టు పక్కనే ఉన్న రహదారిని తక్షణమే మరమ్మతులు జరిపించాలని ఆర్డీవోను ఎమ్మెల్యే కోరారని పేర్కొన్నారు. ఆర్‌అండ్‌బీ అధికారులతో ఆర్డీవో మాట్లాడి మరమ్మతులు చేయాలని ఆదేశించారని తెలిపారు. హనుమాన్‌జంక్షన్ నుంచి కొమ్మూరు మీదుగా ఆగిరిపల్లి వెళ్లే నూజివీడు డిపోకు చెందిన బస్సును మల్లవల్లి గ్రామం బయటి నుంచి కాకుండా లోపలి నుంచి నడిపించాలని ఎమ్మెల్యే ఆదేశించడంతో ఆర్డీవో బస్సును గ్రామం లోపలి నుంచి నడపాలని ఆర్టీసీ అధికారులకు సూచించారని పేర్కొన్నారు. బీసీ, ఎస్సీ కాలనీల్లో తాగునీటి పైపుల లీకేజీ సమస్యను వెంటనే పరిష్కరించాలని బాపులపాడు ఎంపీడీవోను ఆర్డీవో ఆదేశించారని తెలిపారు.



తాడంకి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1991- 1992 బ్యాచ్ పూర్వ విద్యార్థులు

సందడిగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

పమిడిముక్కల, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి): తాడంకి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఉల్లాసం, ఉత్సాహంగా జరిగింది. 1982- 1983, 1991- 1992 బ్యాచ్ పదవ తరగతి విద్యార్థులు పాఠశాలలో వేర్వేరుగా ఆత్మీయ సమ్మేళనం జరుపుకున్నారు. పాఠశాలలో విద్యనభ్యసించిన స్మృతులను గుర్తుచేసుకుంటూ ఆటపాటలతో ఉత్సాహంగా గడిపారు. గురువులతో తమ ఆప్యాయత పంచుకుంటూ వారిని ఘనంగా సత్కరించారు. జనవరి 12న జరిగే పాఠశాల శతాబ్ది ఉత్సవాల్లో పూర్వ విద్యార్థులంతా పాల్గొని విజయవంతం చేయాలని శతాబ్ది ఉత్సవ కమిటీ జనరల్ సెక్రటరీ ఏనుగు మస్తాన్‌రావు కోరారు.

పెదమద్దాలి వీఆర్వో సస్పెన్షన్

పామర్రు, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి): రైతుల నుంచి ధాన్యం కొనుగోలు విషయంలో మండల పరిధిలోని పెదమద్దాలి గ్రామ రెవెన్యూ అధికారి విధుల పట్ల బాధ్యతారాహిత్యంగా వ్యవహరించారని గ్రామ రైతు సీఎం పేషికి ఫిర్యాదు ఇచ్చారు. ఆ ఫిర్యాదు మేరకు వీఆర్వో ప్రదీప్ నిర్వహిస్తున్న కస్టోడియన్ విధుల నిర్వహణపై సమగ్ర విచారణ నివేదిక మేరకు కలెక్టర్ డీకే బాలాజీ సస్పెండ్ చేస్తూ ఆదేశాలు జారీ చేసినట్టు తహసీల్దార్ రవికాంత్ తెలిపారు.



విద్యారంగ సమస్యలను పరిష్కరించాలి : ఏపీటీఎఫ్

మచిలీపట్నం టౌన్, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి) : విద్యారంగం సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని, టీచర్ల బకాయిలను సత్వరం చెల్లించాలని ఏపీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు జి. హృదయరాజు డిమాండ్ చేశారు. మచిలీపట్నం వేంకటేశ్వర డిగ్రీ కళాశాలలో ఆదివారం ఏపీటీఎఫ్ జిల్లా కమిటీ సమావేశం జరిగింది. జిల్లా అధ్యక్షుడు కె. శేషగిరి అధ్యక్షతన జరిగిన సమావేశంలో హృదయరాజు మాట్లాడారు. వెంటనే 30 శాతం ఐఆర్‌ను ప్రకటించా లన్నారు. ఉపాధ్యాయులకు బోధనేతర పనులు తగ్గించాలన్నారు. జి. సత్యనారాయణ, బి. లంకేష్, దస్తగిరి, తమ్ము నాగరాజు, స్వామి, కె. శ్రీనివాసరావు, టి.రేణుకారావు, సంతోష్‌కుమార్,సిహెచ్.సాంబశివరావు, జి. సుమన్ తదితరులు పాల్గొన్నారు.



పైడమ్మ సంబరం వాల్‌పోస్టర్లను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్

పైడమ్మ జాతర విజయవంతం చేయాలి

పెడన, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి) : కోరిన కోర్కెలు తీర్చే అమృతమూర్తి పెడన పైడమ్మ తల్లి అని ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ అన్నారు. ఈ నెల 14 నుంచి 24 వరకు జరిగే పైడమ్మ జాతర ఉత్సవాల పోస్టర్‌ను టీడీపీ కార్యాలయంలో కృష్ణప్రసాద్ ఆదివారం ఆవిష్కరించారు. పోస్టర్లను విజయానంద విద్యా సంస్థల యాజమాన్యం ఉచితంగా సమకూర్చింది. కృష్ణప్రసాద్ మాట్లాడుతూ, అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి జాతరను విజయవంతం చేయాలన్నారు. ఈవో టివివి మోహనరావు, వ్యవస్థాపక ధర్మకర్త తోట రామారావు, విజయానంద విద్యా సంస్థల డైరెక్టర్లు పిచ్చుక కోటేశ్వరరావు, టీడీపీ నాయకులు అబ్దుల్ ఖయ్యూం, యక్కల శ్యామలయ్య, వహబ్‌ఖాన్, బళ్ళ ప్రసాద్, కౌన్సిలర్ మట్టా శివపావని, మాజీ కౌన్సిలర్ పరసా సూర్యనారాయణ, ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

చంద్రం స్మారక బస్‌షెల్టర్ ప్రారంభం

పెడన, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి) : పట్టణ గౌడ సంఘం ఆధ్వర్యంలో బస్టాండ్ సెంటర్‌లో నిర్మించిన పురప్రముఖుడు స్వర్గీయ పడమట రామచంద్రరావు (చంద్రం) స్మారక ప్రయాణికుల షెల్టర్‌ను ఆదివారం కృష్ణప్రసాద్ ప్రారంభించారు.



వీరవల్లిలో పట్టపగలు వెలుగుతున్న వీధి లైట్లు

పట్టపగలే వీధిలైట్ల వెలుగులు

హనుమాన్‌జంక్షన్‌రూరల్, డిసెంబరు 8(ఆంధ్రజ్యోతి): విద్యుత్ ఆదా చేయాలని ప్రభుత్వం సూచిస్తున్నా వీరవల్లిలో పంచాయతీ అధికారులు పట్టనట్టు వ్యవహరిస్తున్నారు. ఆదివారం గ్రామంలో వీధిలైట్లు పట్టపగలు కూడా వెలుగుతున్నాయి. పంచాయతీల ఆదాయం దుర్వినియోగం కాకుండా చూడాలని గ్రామస్థులు కోరుతున్నారు.

ప్రజా సమస్యల పరిష్కార వేదిక నేడు

ఉయ్యూరు, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి): ప్రజా సమస్యల పరిష్కారవేదిక కార్యక్రమంలో భాగంగా మండల అధికారులు సోమవారం ఉదయం 10 గంటల నుంచి తహసీల్దార్ కార్యాలయంలో అందుబాటులో ఉంటారని తహసీల్దార్ ఎం.సురేశ్‌కుమార్ తెలిపారు. ప్రజలు సమస్యలను అర్జీలుగా ఇస్తే తీసుకుని వాటి పరిష్కారానికి కృషిచేస్తామని తహసీల్దార్ తెలిపారు.

ఎమ్మెల్సీ ఓటర్ల నమోదుకు చివరి తేదీ నేడు

కృష్ణా, గుంటూరు పట్టభద్రుల నియోజకవర్గ ఓటర్లుగా చేరేందుకు సోమవారం చివరి రోజని తహసీల్దార్ తెలిపారు.

ఎన్ఎంఎంఎస్ పరీక్షకు 927 మంది హాజరు

ఉయ్యూరు, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి) : ఉయ్యూరులో ఆదివారం నిర్వహించిన నేషనల్ మీన్స్ మెరిట్ స్కాలర్‌షిప్(ఎన్ఎంఎంఎస్) పరీక్షకు 927 మంది విద్యార్థులు హాజరైనట్టు డీవైఈవో పద్మారాణి తెలిపారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఏజీ అండ్ ఎస్జీఎస్ కళాశాల, ఫ్లోరా స్కూల్, శ్రీశ్రీనివాస అక్షరాలయంలో పరీక్ష కేంద్రాలు ఏర్పాటుచేయగా 1012 మంది విద్యార్థులకు 927 మంది హాజరైనట్టు తెలిపారు.

మోపిదేవి ఆలయంలో హుండీ కానుకల లెక్కింపు 11న

మోపిదేవి, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి) : సుబ్రహ్మణ్యేశ్వరస్వామికి భక్తులు సమర్పించిన కానుకల లెక్కింపు ఈనెల 11వ తేదీన నిర్వహించనున్నట్లు ఆలయ ఈవో దాసరి శ్రీరామవరప్రసాదరావు తెలిపారు. ఉదయం 8 గంటలకు దేవదాయశాఖ అధికారుల పర్యవేక్షణలో ఆలయ ప్రాంగణంలో నిర్వహించే లెక్కింపు కార్యక్రమంలో ఆసక్తి గల భక్తులు డ్రస్ కోడ్ నిబంధనల మేరకు పాల్గొనవచ్చునని తెలిపారు. హుండీ ఆదాయం లెక్కింపును పురస్కరించుకుని స్వామి వారి నిత్య శాంతి కళ్యాణం 11వ తేదీ ఉదయం 7 గంటలకు జరుగుతుందన్నారు.

మాల్యాద్రి మృతి రోల్డ్‌గోల్డ్ పరిశ్రమకు తీరని లోటు

మచిలీపట్నం టౌన్, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి): సుధాగోల్డ్ డైరక్టర్ సాధు మాల్యాద్రి మృతి రోల్డుగోల్డు పరిశ్రమకు తీరని లోటని రాష్ట్ర గనులు , భూగర్భ వనరులు, ఆబ్కారీ శాఖా మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. పోతేపల్లి జ్యూయలరీ పార్కు సమావేశపు హాలులో మాల్యాద్రి సంతాప సభ ఆదివారం జరిగింది. మాల్యాద్రి చిత్ర పటానికి మంత్రి రవీంద్ర, పలువురు ప్రముఖులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. మంత్రి రవీంద్ర మాట్లాడుతూ, మాల్యాద్రి తన పరిశ్రమ ద్వారా ఎందరికో ఉపాధి కల్పించారన్నారు. నిబద్ధత కల మాల్యాద్రి జీవన శైలి పలువురికి ఆదర్శమన్నారు. ఎప్పుడు నవ్వుతూ ఉండే మాల్యాద్రి అందరికీ ఆప్తుడుగా ఉండేవారన్నారు. ఈ సమావేశంలో జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి బండి రామకృష్ణ, ఇమిటేషన్ జ్యూయలరీ పార్కు మెంబర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ గౌరవాధ్యక్షుడు చలమలశెట్టి నరసింహారావు, అధ్యక్షుడు పి.వెంకట సుబ్బారావు, కార్యదర్శి అంకెం జితేంద్రకుమార్, చలమలశెట్టి దుర్గావరప్రసాదరావు, మట్టా శ్రీనివాసరావు, నరహరిశెట్టి వెంకట సుబ్బారావు, ఆలపాటి రమేష్, ధవళేశ్వరపు ఉమామహేశ్వరరావు, గుంటుముక్కల రామబ్రహ్మం, చలమలశెట్టి వెంకట సత్యనారాయణ, టీడీపీ నాయకుడు చిన్నం శివ, జనసేన నాయకుడు మాదివాడ రాము తదితరులు పాల్గొన్నారు. సంతాప సభలో పాల్గొన్న రవీంద్ర, బండి రామకృష్ణ, పలువురు ప్రముఖులు మాల్యాద్రి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

రామకృష్ణ కుటుంబానికి పరామర్శ

మోపిదేవి, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి) : ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన మోపిదేవి గ్రామ టీడీపీ అధ్యక్షులు కావూరి రామకృష్ణ కుటుం బ సభ్యులను నియోజకవర్గ టీడీపీ నేతలు పరామర్శించారు. మోపిదేవి పంచాయతీ శివారు రావివారిపాలెంలోని ఆయన ఇంటికి ఆదివారం ఉదయం వెళ్లి రామకృష్ణ చిత్రపటం వద్ద పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

దళారుల చేతిలో మోసపోకండి

● రైతులకు తహసీల్దార్ రవికాంత్ హితవు



మాట్లాడుతున్న తహసిల్దార్ రవికాంత్

పామర్రు, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి): రైతులు ప్రైవేటు వ్యక్తులు, దళారులను నమ్మి మోసపోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే తమ ధాన్యాన్ని విక్రయించుకోవాలని తహసీల్దార్ జి.రవికాంత్ అన్నారు. ఆదివారం ఆయన తన కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడుతూ ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో విక్రయించడం ద్వారా రైతులకు నగదు గ్యారంటీ ఉంటుందని, 24 గంటల వ్యవధిలోనే రైతు తమ బ్యాంకు ఖాతాకు నగదు జమ చేస్తామన్నారు. మండలంలో 15 ఆర్ఎస్ కేంద్రాల ద్వారా ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేస్తోందన్నారు. రైతులకు అవసరమైన గోనెసంచులు, రవాణా వాహనాలు రైతులకు అందుబాటులో ఉంచామన్నారు. ధాన్యం కొనుగోలులో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాల్సిన బాధ్యత గ్రామస్థాయి అధికారులదేనన్నారు. రైతులు ధాన్యం తెచ్చేటప్పుడు నిర్దేశిత నాణ్యతా ప్రమాణాల మేరకు తేమశాతం ఉండేలా చూసుకోవాలని సూచించారు. ఆర్ఐ రాము, పీడీఎస్‌డీటీ రంగారావు పాల్గొన్నారు.



బ్రాయిలర్ ధరలు	
అమరావతి	(రూ.లలో)
బ్రాయిలర్ బర్డ్	104, 112, 123
చికెన్ విత్ స్కిన్	200
చికెన్ స్కిన్‌లెస్	210
నెక్ కోడిగుడ్డు ధర (100)	
విజయవాడ జోన్ రైతు ధర రూ.620	

కొండాలమ్మ సన్నిధికి భారీగా భక్తులు

గుడ్లవల్లేరు, డిసెంబరు, 8 (ఆంధ్రజ్యోతి): వేమవరంలోని శ్రీ కొండాలమ్మ అమ్మవారి ఆలయంలో ఆదివారం 20వేల మంది భక్తులు అమ్మవారిని దర్శించుకొన్నారని ఆలయ కార్యనిర్వహణాధికారి ఆకుల కొండలరావు తెలిపారు. ఆలయ పాలపొంగళ్ల పాకశాలలో భక్తులు పాలు పొంగించి అమ్మవారికి నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకొన్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లను కొండలరావు పర్యవేక్షించారు.



క్యూలైన్లలో వేచి ఉన్న భక్తులు

పెదమద్దాలి వీఆర్వో సస్పెన్షన్

పామర్రు, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి): రైతుల నుంచి ధాన్యం కొనుగోలు విషయంలో మండల పరిధిలోని పెదమద్దాలి గ్రామ రెవెన్యూ అధికారి విధుల పట్ల బాధ్యతారాహిత్యంగా వ్యవహరించారని గ్రామ రైతు సీఎం పేషీకి ఫిర్యాదు ఇచ్చారు. ఆ ఫిర్యాదు మేరకు వీఆర్వో కే ప్రదీప్ నిర్వహిస్తున్న కస్టోడియన్ విధుల నిర్వహణపై సమగ్ర విచారణ నివేదిక మేరకు కలెక్టర్ డీకే బాలాజీ సస్పెండ్ చేస్తూ ఆదేశాలు జారీ చేసినట్లు తహసీల్దార్ గూడపాటి రవి కాంత్ ఆదివారం తెలిపారు.

పైడమ్మ జాతరను విజయవంతం చేయాలి

పెడన, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి) : కోరిన కోర్కెలు తీర్చే అమృతమూర్తి పెడన పైడమ్మ తల్లి అని ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ అన్నారు. ఈ నెల 14 నుంచి 24 వరకు జరిగే పైడమ్మ జాతర ఉత్సవాల పోస్టర్‌ను టీడీపీ కార్యాలయంలో కృష్ణప్రసాద్ ఆదివారం ఆవిష్కరించారు. పోస్టర్లను విజయానంద విద్యా సంస్థల యాజమాన్యం ఉచితంగా సమకూర్చింది. కృష్ణప్రసాద్ మాట్లాడుతూ, అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి జాతరను విజయవంతం చేయాలన్నారు. పైడమ్మ దేవస్థానం అభివృద్ధికి చిత్తశుద్ధితో కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. ఈవో టీవీవీ మోహనరావు, వ్యవస్థాపక ధర్మకర్త తోట రామారావు, విజయానంద విద్యా సంస్థల డైరెక్టర్లు పిచ్చుక కోటేశ్వరరావు, టీడీపీ నాయకులు అబ్దుల్ ఖయ్యూం, యక్కల శ్యామలయ్య, వహబ్‌ఖాన్, బళ్ళ ప్రసాద్, కౌన్సిలర్ మట్టా శివపావని, మాజీ కౌన్సిలర్ వరసా సూర్యనారాయణ, ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

బస్‌షెల్టర్ ప్రారంభం

పెడన, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి) : పెడన ప్రాంత ప్రజలకు రామచంద్రరావు ఎనలేని సేవలందించారని ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ అన్నారు. పట్టణ గౌడ సంఘం ఆధ్వర్యంలో బస్టాండ్ సెంటర్‌లో నిర్మించిన పురప్రముఖుడు స్వర్గీయ పడమట రామచంద్రరావు (చంద్రం) స్మారక ప్రయాణికుల విశ్రాంతిశాలను ఆదివారం కృష్ణప్రసాద్ ప్రారంభించారు. కృష్ణప్రసాద్ మాట్లాడుతూ, రామచంద్రరావు జ్ఞాపకార్థం పడమట వంశీయులు విశ్రాంతి శాల నిర్మించడం అభినందనీయమన్నారు. రాష్ట్ర టీడీపీ కార్యదర్శి కొనకళ్ళ బుల్లయ్య మాట్లాడుతూ, రామచంద్రరావు ప్రజాసేవతో తన జీవితాన్ని చరితార్థం చేసుకున్నారన్నారు. కమిషనర్ ఎం. గోపాలరావు, కౌన్సిలర్లు కటకం ప్రసాద్, మట్టా శివపావని, వైస్‌చైర్మన్ ఎండి ఖాజా, పట్టణ గౌడ సంఘం అధ్యక్షుడు పడమట బలరామ్, ప్రముఖ వైద్యుడు హరిదాసు, పట్టణ టీడీపీ అధ్యక్షుడు యక్కల శ్యామలయ్య, మండల టీడీపీ అధ్యక్షుడు ప్రసాద్ పాల్గొన్నారు.

టీడీపీ నేతల పరామర్శ

మోపిదేవి, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి) : ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన మోపిదేవి గ్రామ టీడీపీ అధ్యక్షులు కావూరి రామకృష్ణ కుటుంబ సభ్యులను నియోజకవర్గ టీడీపీ నేతలు పరామర్శించారు. మోపిదేవి పంచాయతీ శివారు రావివారిపాలెంలోని ఆయన ఇంటికి ఆదివారం ఉదయం వెళ్లి రామకృష్ణ చిత్రపటం వద్ద పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. టీడీపీ నియోజకవర్గ నాయకులు బొబ్బా గోవర్ధన్, టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి కొల్లూరి వెంకటేశ్వరరావు, కోడూరు మండల టీడీపీ అధ్యక్షులు బండే శ్రీనివాసరావు, టీడీపీ నేతలు మేడికొండ విజయ్, కొక్కిలిగడ్డ జాన్ విల్సన్ పాల్గొన్నారు.

రక్తదానం మహోన్నతం

మచిలీపట్నం టౌన్, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి) : రక్తదానాన్ని మించిన దానం మరొకటి లేదని కృష్ణా విశ్వవిద్యాలయం డీన్ సుందరకృష్ణ అన్నారు. సన్‌స్టార్ స్కూల్‌లో ఇండియన్ రెడ్‌క్రాస్, శ్రీ పబ్లిషర్స్, మానవత స్వచ్ఛంద సేవా సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం జరిగింది. మాజీ ఎమ్మెల్సీ బచ్చుల అర్జునుడు కుమారుడు బచ్చుల నాగబాబు తదితరులు 67 మంది రక్తదానం చేశారు. శిబిరాన్ని సుందరకృష్ణ ప్రారంభించి ప్రసంగించారు. మనం చేసిన రక్తదానం మరొకరి ప్రాణం కాపాడేందుకు వీలవుతుందన్నారు. మానవత స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు, స్టార్ విద్యా సంస్థల అధినేత, ఇండియన్ రెడ్‌క్రాస్ కార్యవర్గ సభ్యుడు పి. శ్రీరామ్ రక్తదానం చేసి మాట్లాడారు. ఇండియన్ రెడ్‌క్రాస్ సెక్రటరీ భవిరి శంకరనాథ్, కోశాధికారి రాంబాలాజీ, డాక్టర్ హనుమంతయ్య, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ మచిలీపట్నం అధ్యక్షుడు డాక్టర్ శివప్రసాద్, శ్రీరాములు, కోటి, బొమ్మిడి గణేష్, పాల్గొన్నారు.

గ్రంథాలయాల పరిరక్షణే ధ్యేయం

మోపిదేవి, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి): ఆధునిక విజ్ఞాన భాండాగారాలుగా వెలుగొందుతున్న గ్రంథాలయాలను పరిరక్షించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని బాపట్ల వ్యవసాయ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ సంధ్య పేర్కొన్నారు. వ్యవసాయ కళాశాల విద్యార్థుల ఎన్ఎస్ఎస్ వారోత్సవాల్లో భాగంగా ఆదివారం రావివారిపాలెంలోని శాఖా గ్రంథాలయాన్ని శుభ్రం చేశారు. కళాశాలకు చెందిన విద్యార్థులు, గ్రంథాలయ కమిటీ సభ్యులు, గ్రామస్థుల సమక్షంలో పుస్తకాలు, షెల్ఫ్‌లు, గ్రంథాలయ ఆవరణను శుభ్రం చేసి గ్రంథాలయాల ఆవశ్యకతను గ్రామస్థులకు వివరించారు. సుబ్బారావు, గ్రంథాలయ అధికారి కైతేపల్లి సుధీర్, పాల్గొన్నారు.

పత్తాలేని ఎఫ్‌డీవో..

● ఫోన్ చేసినా, కార్యాలయానికి వెళ్లినా స్పందన నిల్

(ఆంధ్రజ్యోతి - నందివాడ): ఎన్నో నెలలుగా కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నా ఎఫ్‌డీవో కనిపించటం లేదని ఆక్వా రైతులు వాపోతున్నారు. గతంలో అయితే చేపల చెరువుల మరమ్మతులకు పర్మిషన్ల కోసం ఫిషరీష్ డిపార్ట్‌మెంట్ అధికారుల కోసం ఆఫీసుల్లో కలిసే వాళ్లమని, ఇప్పటి పరిస్థితుల్లో ఆఫీసులకు తాళాలు వేసి అధికారులు ఎక్కడుంటున్నారో తెలియటం లేదని వాపోతున్నారు. ఫోన్ చేసినా అధికారులు స్పందించటం లేదని, నందివాడ ఎండీవో, తహసీల్దార్ కార్యాలయాల్లో అడిగినా తెలియదని సమాధానం వస్తోందంటున్నారు. చేపల చెరువుల తవ్వకాలు, మైనర్ రిపేర్లు చేసుకోవాలన్నా ఎకరాకు ఇంత అని చలానా రూపంలో ప్రభుత్వానికి చెల్లించి చేపల చెరువుల యజమానులు పర్మిషన్లు తీసుకునేవారు. ప్రభుత్వానికి ఆదాయం లక్షల్లో వచ్చేది. కానీ గత వైసీపీ ప్రభుత్వం నుంచి ప్రభుత్వ అనుమతులతో సంబంధం లేకుండా రూపాయి కూడా చలానా తీయకుండా ఇష్టానుసారంగా చేపల చెరువుల మరమ్మతులంటూ వేల ఎకరాలు తవ్వేస్తున్నారు. అధికారులు మాత్రం కన్నెత్తి చూడటం లేదు. ఎవరన్నా పర్మిషన్ ఉందా అని అడిగితే మా నేతలే మా పర్మిషన్లు అంటూ సమాధానం. ప్రభుత్వాలు మారినా అధికారుల తీరు మారటం లేదని రైతులు వాపోతున్నారు. గత ప్రభుత్వంలో వలే ప్రస్తుత కూటమి ప్రభుత్వంలోనూ అధికారులు అదేతీరులో నడుస్తున్నారని వాపోతున్నారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో మండలంలో కింది స్థాయి అధికారి నుంచి పై స్థాయి అధికారి వరకు ఆఫీసులకు ఎప్పుడొచ్చేది ఎప్పుడు వెళ్లేది తెలియని పరిస్థితి నెలకొందని చెబుతున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ నందివాడ మండలంపై ప్రత్యేక శ్రద్ధ చూపి ప్రభుత్వానికి చలానాలు కట్టకుండా చేపల చెరువులు మరమ్మతులు చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.



నందివాడలో చెరువులో ముమ్మరంగా తవ్వకాలు

దళారుల చేతిలో మోసపోకండి

● రైతులకు తహసీల్దార్ రవికాంత్ హితవు

పామర్రు, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి): రైతులు ప్రైవేటు వ్యక్తులు, దళారులను నమ్మి మోసపోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే తమ ధాన్యాన్ని విక్రయించుకోవాలని తహసీల్దార్ జి.రవికాంత్ అన్నారు. ఆదివారం ఆయన తన కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడుతూ ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో విక్రయించడం ద్వారా రైతులకు నగదు గ్యారంటీ ఉంటుందని, 24 గంటల వ్యవధిలోనే రైతు తమ బ్యాంకు ఖాతాకు నగదు జమ చేస్తామన్నారు. మండలంలో 15 ఆర్ఎస్ కేంద్రాల ద్వారా ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేస్తోందన్నారు. రైతులకు అవసరమైన గోనెసంచులు, రవాణా వాహనాలు రైతులకు అందుబాటులో ఉంచామన్నారు. ధాన్యం కొనుగోలులో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాల్సిన బాధ్యత గ్రామస్థాయి అధికారులదేనన్నారు. రైతులు ధాన్యం తెచ్చేటప్పుడు నిర్దేశిత నాణ్యతా ప్రమాణాల మేరకు తేమశాతం ఉండేలా చూసుకోవాలని సూచించారు. ఆర్ఐఏ రాము, పీడీఎస్‌డీటీ రంగారావు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న తహసిల్దార్ రవికాంత్



ఊరేగింపు నిర్వహిస్తున్న ఆలయ సిబ్బంది

సుబ్రహ్మణ్యేశ్వరునికి గ్రామోత్సవం

గుడివాడ, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి): స్థానిక గౌరీశంకరపురంలో వేంచేసియున్న శ్రీ గౌరీశంకరస్వామి దేవస్థాన ఉపాలయమైన శ్రీవల్లీ దేవసేనసమేత శ్రీసుబ్రహ్మణ్యేశ్వరస్వామి దేవస్థానంలో వార్షిక శ్రీసుబ్రహ్మణ్యేశ్వర షష్ఠి మహోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఆదివారం శ్రీస్వామి, అమ్మవార్లను మేళతాళాలతో పట్టణ పురవీధుల్లో ప్రజల దర్శనార్థం గొప్ప ఊరేగింపు నిర్వహించారు. కార్యనిర్వహణాధికారి కేవీ గోపాలరావు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

మాల్యాద్రి మృతి రోల్డుగోల్డుకు తీరని లోటు : మంత్రి కొల్లు

మచిలీపట్నం టౌన్, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి): సుధాగోల్డ్ డైరెక్టర్ సాధు మాల్యాద్రి మృతి రోల్డుగోల్డు పరిశ్రమకు తీరని లోటని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఆబ్కారీ శాఖా మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. పోతేపల్లి జ్యూయలరీ పార్కు సమావేశపు హాలులో మాల్యాద్రి సంతాప సభ ఆదివారం జరిగింది. మాల్యాద్రి చిత్ర పటానికి మంత్రి రవీంద్ర, పలువురు ప్రముఖులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.

మంత్రి రవీంద్ర మాట్లాడుతూ, మాల్యాద్రి తన పరిశ్రమ ద్వారా ఎందరికో ఉపాధి కల్పించారన్నారు. నిబద్ధత కల మాల్యాద్రి జీవన శైలి పలువురికి ఆదర్శమన్నారు. సరావు, నరహరిశెట్టి వెంకట సుబ్బారావు, ఆలపాటి రమేష్, ధవళేశ్వరపు ఉమామహేశ్వరరావు, గుంటుముక్కల రామబ్రహ్మం, చలమలశెట్టి వెంకట సత్యనారాయణ, టీడీపీ నాయకుడు చిన్నం శివ, జనసేన నాయకుడు మాదివాడ రాము పాల్గొన్నారు. సంతాప సభలో పాల్గొన్న రవీంద్ర, బండి రామకృష్ణ, పలువురు ప్రముఖులు మాల్యాద్రి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.



నివాళులర్పిస్తున్న మంత్రి రవీంద్ర,



శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే వర్ల కుమార్‌రాజా

బోరు పంపు ఏర్పాటుకు శంకుస్థాపన

పమిడిముక్కల, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి): పాఠశాలల్లో విద్యార్థులకు సౌకర్యాలు కల్పించేందుకు కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని ఎమ్మెల్యే వర్ల కుమార్‌రాజా అన్నారు. చోరగుడి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో బోరుపంపు ఏర్పాటుకు ఎమ్మెల్యే శనివారం శంకుస్థాపన చేశారు. సర్పంచ్ కందిమళ్ల పూర్ణకుమారి, సుబ్రహ్మణ్యం, పార్టీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కమ్ముకొస్తున్న కారుమేఘాలు .. రైతుల్లో అలజడి

తోట్లవల్లూరు, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి): మండలంలో ఆదివారం వాతావరణం మారిపోయింది. ఆకాశంలో మబ్బులు కమ్ముకొచ్చాయి. దీంతో రైతుల్లో మళ్లీ అలజడి మొదలైంది. వాన చినుకులు పడేలా మబ్బులు ఏర్పడ్డాయి. యంత్రాలతో కోసి ఆరబెట్టిన ధాన్యాన్ని పోగుచేసి పరదాలు కప్పేందుకు రైతులు పరుగులు పెట్టాల్సి వచ్చింది. అద్దె పరదాలు దొరక్క రైతులు ఇబ్బంది పడ్డారు. ఫెంగల్ తుపాను తరువాత 4 రోజుల పాటు వాతావరణం ఎండగా ఉండటంతో ధాన్యం రైతులు ముమ్మరంగా కోతలు కోయటం చేపట్టారు. ఇంతలోనే మారిన వాతావరణం రైతుల్లో అలజడి రేపింది.



వల్లూరుపాలెంలో ధాన్యం రాశులు



చర్చి ఆవరణలో ఏర్పాటు చేసిన క్రిస్మస్ స్టార్

ఆకర్షిస్తున్న క్రిస్మస్ స్టార్

గుడివాడ, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి): క్రిస్మస్‌ను పురస్కరించుకుని పట్టణంలో పలుచోట్ల క్రిస్మస్ స్టార్లను ఏర్పాటు చేశారు. ఆదివారం స్థానిక ఏలూరురోడ్డులోని మౌంట్ కార్మెల్ (ఆర్‌సీఎం) చర్చి విచారణ గురువు, సహాయ గురువులు ఫాదర్లు గుజ్జుల మైఖేల్, శ్రీకాంత్ ఆధ్వర్యంలో చర్చి యూత్ ఏర్పాటు చేసిన క్రిస్మస్ స్టార్ ప్రధాన ఆకర్షణగా నిలిచింది.

సందడిగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం



1991- 1992 బ్యాచ్ పూర్వ విద్యార్థులు

పమిడిముక్కల, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి): తాడంకి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఉల్లాసం, ఉత్సాహంగా జరిగింది. 1982- 1983, 1991- 1992 బ్యాచ్ పదవ తరగతి విద్యార్థులు పాఠశాలలో వేర్వేరుగా ఆత్మీయ సమ్మేళనం జరుపుకున్నారు. పాఠశాలలో విద్యనభ్యసించిన స్మృతులను గుర్తుచేసుకుంటూ ఆటపాటలతో ఉత్సాహంగా గడిపారు. గురువులతో తమ ఆప్యాయత పంచుకుంటూ వారిని ఘనంగా సత్కరించారు. జనవరి 12న జరిగే పాఠశాల శతాబ్ది ఉత్సవాల్లో పూర్వ విద్యార్థులంతా పాల్గొని విజయవంతం చేయాలని శతాబ్ది ఉత్సవ కమిటీ జనరల్ సెక్రటరీ ఏనుగు మస్తాన్‌రావు కోరారు.

మినీ కవితల పోటీ విజేత 'వసుధ'

గుడివాడ, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి): అంతర్జాతీయ అవినీతి వ్యతిరేక దినోత్సవం సందర్భంగా పద్యం, గేయం, వచన కవిత ప్రక్రియల్లో నిర్వహించిన కవితల పోటీల్లో గుడివాడకు చెందిన కవి వసుధ బసవేశ్వరరావు విజేతగా నిలిచారు. ఇతర ప్రక్రియల్లో కె.లీలాకృష్ణ (వచన కవిత-తెనాలి), సింగరాజు శ్రీనివాసరావు (గేయం-ఒంగోలు), సూర్యదేవర రవికుమార్ (పద్యం-గుంటూరు) విజేతలుగా నిలిచినట్లు అమరావతి సాహితీ మిత్రులు వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ రావి రంగారావు తెలిపారు. విజేతలకు ఈ నెల 9న గుంటూరులో బహుమతులను అందించనున్నట్లు వారు తెలిపారు.



ఉచిత దంత వైద్య పరీక్షలు

గుడివాడ, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి): స్థానిక ప్రణావాశ్రమం, ఏలూరురోడ్డులోని రవి అడ్వాన్స్ డెంటల్ ఆసుపత్రిలో గుడివాడ రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత దంత వైద్య పరీక్షలు నిర్వహించారు. విద్యార్థుల్లో అవసరమైన వారికి వైద్యం చేయించారు. వైద్య ఖర్చులు, మందులను డా.రవికుమార్‌రెడ్డి ఉచితంగా అందించారు. క్లబ్ అధ్యక్షుడు టి.ఎన్.రాజశేఖర్, ప్రణావాశ్రమం స్వామీజీ స్థైర్య చైతన్యానంద సరస్వతి, క్లబ్ పూర్వ అధ్యక్షుడు రావి శ్రీహర్షచౌదరి, డా.మలిరెడ్డి రవికుమార్‌రెడ్డి, కార్యదర్శి జి.కిరణ్‌బాబు, ఎగ్జిక్యూటివ్ కార్యదర్శి జి.నరేష్, సభ్యులు ఎస్.వరప్రసాద్, వి.జ్యోతీశ్వరరావు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.



విద్యార్థికి వైద్య సేవలందిస్తున్న వైద్యులు

జనవరి 5న విజయవాడలో హైందవ శంఖారావం

● సమరసతా ఫౌండేషన్ ఉపాధ్యక్షుడు వీరమాచినేని

గుడివాడ, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి): దేవాలయాల పరిరక్షణకు వచ్చే ఏడాది జనవరి 5న విశ్వ హిందూ పరిషత్ ఆధ్వర్యంలో గన్నవరం మండలం కేసరపల్లిలో హైందవ శంఖారావం పేరుతో నిర్వహించే భారీ బహిరంగసభను జయప్రదం చేయాలని సమరసతా ఫౌండేషన్ ఉపాధ్యక్షుడు వీరమాచినేని రంగప్రసాద్ పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక ఉపద్రష్ట వారి సత్రంలో పట్టణ హిందూ సమ్మేళన సమావేశం నిర్వహించారు. ఆర్ఎస్ఎస్ విజయవాడ ప్రముఖ్ పాకాల త్రినాథ్, విశ్వ హిందూ పరిషత్ గుడివాడ శాఖ అధ్యక్షుడు జేవీవీ కుమార్, శ్రీదేవి, ఆర్ఎస్ఎస్ జిల్లా కార్యవాహక్ పెదపాటి రవికుమార్, సేవా భారతి కురాళ్ల శ్యామ్‌సుందర్, మూడెడ్ల శ్రీధర్, బీజేపీ పట్టణాధ్యక్షుడు యర్రపోతు అర్జున్, నేతలు అంగడాల సతీష్, సూరే గాంధీ, సంస్కృత భారతి భవాని, గాయత్రి పరివార్ నవోదయ శ్రీనివాస్, కంచర్ల శ్రీనివాస్, ఆత్మకూరి శ్రీనివాస్, సానా వాసు పాల్గొన్నారు.



పోస్టర్లను ఆవిష్కరిస్తున్న ఫౌండేషన్ సభ్యులు



పరీక్షలకు తరలివెళ్లిన విద్యార్థులు

పరీక్షలకు వెళ్లిన పెదపూడి యూపీ విద్యార్థులు

కూచిపూడి, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి): నేషనల్ మీన్స్ మెరిట్ స్కాలర్‌షిప్ (ఎన్ఎంఎంఎస్) పరీక్షలకు మొవ్వ మండలం నుంచి 8వ తరగతి విద్యార్థులు 181 మంది ఆదివారం తరలివెళ్లారు. ఉయ్యూరులో ఆయా పాఠశాలలకు కేటాయించిన పరీక్షా కేంద్రాలకు మొవ్వ హైస్కూల్ నుంచి 38 మంది, పెదపారుపూడి యూపీ పాఠశాల నుంచి 22 మంది, భట్లపెనుమర్రు హైస్కూల్ నుంచి 25 మంది, కూచిపూడి హైస్కూల్ నుంచి 14 మంది, పెదసనగల్లు హైస్కూల్ నుంచి 19, నిడుమోలు హైస్కూల్ నుంచి 11, చినముత్తేవిలో 13, పెదముత్తేవిలో 9, కాజలో 10 మంది, కోసూరు హైస్కూల్ నుంచి 20 మంది పరీక్షలకు వెళ్లినట్లు ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తెలిపారు.



రోగులను పరీక్షిస్తున్న డాక్టర్ గవిర్నేని రజని

ఉచిత మధుమేహ వ్యాధి చికిత్సా శిబిరం

గుడ్లవల్లేరు, డిసెంబరు, 8 (ఆంధ్రజ్యోతి): లయన్స్ క్లబ్ ఆఫ్ గుడ్లవల్లేరు ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత మధుమేహ వ్యాధి చికిత్సా శిబిరం నిర్వహించారు. గుడివాడకు చెందిన ప్రముఖ వైద్యుడు డాక్టర్ గవిర్నేని రజని 105 మంది రోగులను పరీక్షించారు. తొలుత రోగలకు మధుమేహ, బీపీ పరీక్షలను స్థానిక పీహెచ్‌సీ వైద్య సిబ్బంది నిర్వహించారు. అనంతరం రోగులకు 15 రోజులకు సరిపడ మందులను ఉచితంగా పంపిణీ చేశారు. క్లబ్ అధ్యక్షుడు శశికళ, మాజీ లయన్స్ గవర్నర్ వైపీసీ ప్రసాద్, గుమ్మడి రామకృష్ణ, చాపరాల రాజేశ్వరరావు, పెంటపాటి విశ్వేశ్వరరావు పాల్గొన్నారు.

బ్రాయిలర్ ధరలు



అమరావతి	(రూ.లలో)
బ్రాయిలర్ బర్డ్	104, 112, 123
చికెన్ విత్ స్కిన్	200
చికెన్ స్కిన్‌లెస్	210

నెక్ కోడిగుడ్డు ధర (100)

విజయవాడ జోన్ రైతు ధర రూ.620

మోపిదేవిలో హుండీ కానుకల లెక్కింపు 11న

మోపిదేవి, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి) : సుబ్రహ్మణ్యేశ్వరస్వామికి భక్తు లు సమర్పించిన కానుకల లెక్కింపు ఈనెల 11వ తేదీన నిర్వహించనున్నట్లు ఆలయ ఈవో దాసరి శ్రీరామవరప్రసాదరావు తెలిపారు. ఉదయం 8 గంటలకు దేవదాయశాఖ అధికారుల పర్యవేక్షణలో ఆలయ ప్రాంగణం లో నిర్వహించే లెక్కిం పు కార్యక్రమంలో ఆసక్తి గల భక్తులు డ్రస్ కోడ్ నిబంధనల మేరకు పాల్గొనవచ్చునని తెలిపారు. హుండీ ఆదాయం లెక్కింపును పురస్కరించుకుని నిత్య శాంతి కళ్యాణం 11వ తేదీ ఉదయం 7 గంటలకు జరుగుతుందన్నారు.



శ్లాబు పెచ్చులూడిపడుతున్న నాగాయలంక బస్‌స్టేషన్ భవనం
ఇన్‌సెట్లో విరిగిపోయిన కుర్చీలు



అధ్వాన రోడ్డు, ప్రాంగణంలో నీరు



పట్టించుకునే వారు లేక దుర్వాసన వస్తున్న మరుగుదొడ్లు

ఉన్నా...లేనట్టే!

• నాగాయలంక బస్‌స్టేషన్ అలంకారప్రాయమే

• శిథిల స్థితికి బస్‌స్టేషన్ భవనాలు

• కంట్రోలర్ లేకపోవడంతో పర్యవేక్షణ లేమి • మరుగుదొడ్లను శుభ్రం చేయడమే లేదు
• బెంచీలు విరిగిపోయినా పట్టించుకోవడం లేదు • వాచ్‌మెన్‌లు లేక అసాంఘిక కార్యకలాపాలు

ఆంధ్రజ్యోతి - నాగాయలంక : నాగాయలంక ఆర్టీసీ బస్ స్టేషన్ కేవలం అలంకార అలంకారమే అంటే అతిశయోక్తి కాదు. ప్రయాణికులకు మౌలిక వసతులు మృగ్యమే. భవనం కూడా శిథి లావస్థకు చేరింది.

మండల కేంద్రమైన నాగాయలంకలో ప్రయాణికుల సౌకర్యార్థం 1993లో నూతన బస్ స్టేషన్‌ను నిర్మించారు. కంట్రలర్ రూము,మరుగుదొడ్లు నిర్మించారు. ప్రయాణికులు కూర్చునేందుకు బెంచీలు ఏర్పాటు చేశారు. మోటారు ద్వారా మంచినీటి వసతిని కూడా కల్పించారు. బస్‌స్టేషన్‌ని పర్యవేక్షించేందుకు ఒక కంట్రోలర్, పారిశుధ్యాన్ని మెరుగుపర్చేందుకు ఒక మనిషిని అవనిగడ్డ ఆర్టీసీ యాజమాన్యం ఏర్పాటు చేసింది. ఏడేళ్ల వరకు బస్‌స్టేషన్ కొంత మేర సౌకర్యవంతంగానే ఉండేది.

2020 తర్వాత బస్ స్టేషన్లో కంట్రోలర్‌ను తీసివేశారు. వాచ్‌మన్‌కి వేతనాలు చెల్లించడం మానేశారు. నాలుగు సంవత్సరాల నుంచి బస్‌స్టేసన్ పర్యవేక్షణ లేక అధ్వానంగా తయారైంది. బస్సులు వచ్చి పోయే మార్గంలో ప్రాంగణమంతా గోతులే. మరుగుదొడ్ల వ్యర్థాలు తొలగించకపోవటంతో టాయిలెట్లు నుంచి దుర్వాసన వస్తోంది. పర్యవేక్షించే వారు లేకపోవటంతో మంచినీటి సౌకర్యం లేదు. బస్‌స్టేషన్ భవనం కూడా శిథిలావస్థకి చేరింది. శ్లాబు ఊడిపోతోంది. ప్రయాణికులు కూర్చునే బెంచీల విరిగిపోయాయి. వర్షం వస్తే ప్రాంగణమంతా చెరువే. దీంతో ప్రయాణికులు బస్‌స్టేషన్‌లోకి రావడం మానేశారు. రాత్రిపూట అసాంఘిక కార్యకలాపాలకు నిలయంగా తయారైందని స్థానికులు తెలిపారు. రెండు సంవత్సరాల క్రిందట బస్‌స్టేషన్‌కి ఉత్తర దిశగా ప్రహరీ నిర్మించారు.

డ్రైనేజీ సౌకర్యం లేకపోవటంతో వర్షం నీరు ఎటూ పోక చెత్తాచెదారంతో నిండిపాడు పడిన భవనం లాగా దర్శనమిస్తోంది. ఆర్టీసీ సిబ్బంది కాలకృత్యాలు తీర్చుకునే పరిస్థితి లేదు. ఒక్క క్షణం బస్‌స్టేషన్లో ఉండలేకపోతున్నామని ఆర్టీసీ సిబ్బంది వాపోయారు. తక్షణమే బస్‌స్టేషన్‌లో మౌలిక వసతు లు కల్పించాలని ప్రయాణికులు, గ్రామస్థులు ఆర్టీసీ యాజమాన్యాన్ని, ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణ రావును కోరుతున్నారు.

మౌలిక వసతులు కల్పిస్తాం

నాగాయలంక ఆర్టీసీ బస్‌స్టేషన్‌లో మౌలిక వసతుల లేమీ విషయం నా దృష్టికి వచ్చింది. ఈ విషయాన్ని రీజనల్ మేనేజర్‌కు తెలియజేశారు. త్వరలోనే సౌకర్యాలు కల్పించి, ప్రాంగణంలో పారిశుధ్యం మెరుగుకు చర్య లు తీసుకుంటాం.

కె.హనుమంతరావు,
అవనిగడ్డ ఆర్టీసీ డిపో మేనేజర్

బస్‌స్టేషన్‌ను పట్టించుకునే నాథుడే లేడు



గత నాలుగేళ్లుగా బస్‌స్టేసన్‌ని ఎవ్వరూ పట్టించుకోవటం లేదు. మరుగుదొడ్లలో పేరుకుపోయిన వ్యర్థాలు వల్ల దుర్వాసన వస్తోంది. రోగాలబారిన పడే ప్రమాదం ఉంది. ఆర్టీసీ అధికారులు తక్షణం స్పందించాలి.

- సబ్బినేని రంగ భాస్కరరావు
నాగాయలంక

కంట్రోలర్, వాచ్‌మెన్‌ను ఏర్పాటు చేయాలి



బస్‌స్టేషన్‌లో కంట్రోలర్, వాచ్‌మన్ లేకపోవటంతో రాత్రి పూట అసాంఘిక కార్యకలాపాలకు నెలవుగా మారింది. కొందరు మందు బాటిళ్లు తెచ్చుకుని ఇక్కడే తాగుతున్నారు. ఆర్టీసీ యాజమాన్యం దృష్టిసారించి కంట్రోలర్‌ను, వాచ్‌మెన్‌ను ఏర్పాటు చేయాలి..

- కొడాలి సాంబశివరావు
నాగాయలంక



పైడమ్మ సంబరం వాల్‌పోస్టర్లను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్

పైడమ్మ జాతరను విజయవంతం చేయాలి

పెడన, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి) : కోరిన కోర్కెలు తీర్చే అమృత మూర్తి పెడన పైడమ్మ తల్లి అని ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ అన్నారు. ఈ నెల 14 నుంచి 24 వరకు జరిగే పైడమ్మ జాతర ఉత్సవాల పోస్టర్‌ను టీడీపీ కార్యాలయంలో కృష్ణప్రసాద్ ఆదివారం ఆవిష్కరించారు. పోస్టర్లను విజయానంద విద్యా సంస్థల యాజమాన్యం ఉచితంగా సమకూర్చింది. కృష్ణప్రసాద్ మాట్లాడుతూ, అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి జాతరను విజయవంతం చేయాలన్నారు. పైడమ్మ దేవస్థానం అభివృద్ధికి చిత్తశుద్ధితో కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. ఈవో టీవీవి మోహన రావు, వ్యవస్థాపక ధర్మకర్త తోట రామారావు, విజయానంద విద్యా సం స్థల డైరెక్టర్లు పిచ్చుక కోటేశ్వరరావు, టీడీపీ నాయకులు అబ్దుల్ ఖయూం, యక్కల శ్యామలయ్య, వహబ్‌ఖాన్, బళ్ళ ప్రసాద్, కౌన్సిలర్ మట్టా శివపావని, మాజీ కౌన్సిలర్ పరసా సూర్యనారాయణ, ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

చంద్రం స్మారక బస్‌షెల్టర్ ప్రారంభం



పెడన, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి) : పెడన ప్రాంత ప్రజలకు రామచంద్ర రావు ఎనలేని సేవలందించారని ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ అన్నారు. పట్టణ గౌడ సంఘం ఆధ్వర్యంలో బస్టాండ్ సెంటర్‌లో నిర్మించిన పురప్రముఖుడు స్వర్గీయ పడమట రామచంద్ర రావు (చంద్రం) స్మారక ప్ర యాణికుల షెల్టర్‌ను ఆదివారం కృష్ణప్రసాద్ ప్రారంభించారు. కృష్ణప్రసాద్ మాట్లాడుతూ, రామచంద్రరావు జ్ఞాపకార్థం పడమట వంశీయులు విశ్రాంతి శాల నిర్మించడం అభినందనీయమన్నారు. రాష్ట్ర టీడీపీ కార్యదర్శి కొనకళ్ళ బుల్లయ్య మాట్లాడుతూ, రామచంద్రరావు ప్రజాసేవతో తన జీవితాన్ని చరితార్థం చేసుకున్నారన్నారు. కమిషనర్ ఎం. గోపాలరావు, కౌన్సిలర్లు కటకం ప్రసాద్, మట్టా శివపావని, వైస్‌ఛైర్మన్ ఎండి ఖాజా, పట్టణ గౌడ సంఘం అధ్యక్షుడు పడమట బలరామ్, ప్రముఖ వైద్యుడు హరిదాసు, పట్టణ టీడీపీ అధ్యక్షుడు యక్కల శ్యామలయ్య, మండల టీడీపీ అధ్యక్షుడు శలపాటి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

మాల్యాద్రి మృతి రోల్డుగోల్డుకు తీరని లోటు

• సంతాప సభలో మంత్రి కొల్లు రవీంద్ర



మాల్యాద్రి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న మంత్రి రవీంద్ర, జనసేన నేత బండి రామకృష్ణ

మచిలీపట్నం టౌన్, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి): సుధాగోల్డ్ డైరక్టర్ సాధు మాల్యాద్రి మృతి రోల్డుగోల్డు పరిశ్రమకు తీరని లోటని రాష్ట్ర గనులు , భూగర్భ వనరులు, ఆబ్కారీ శాఖా మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. పోతేపల్లి జ్యూయలరీ పార్కు సమావేశపు హాలులో మాల్యాద్రి సంతాప సభ ఆదివారం జరిగింది. మాల్యాద్రి చిత్ర పటానికి మంత్రి రవీంద్ర, పలువురు ప్రముఖులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.

మంత్రి రవీంద్ర మాట్లాడుతూ, మాల్యాద్రి తన పరిశ్రమ ద్వారా ఎందరికో ఉపాధి కల్పించారన్నారు. నిబద్ధత కల మాల్యాద్రి జీవన శైలి పలువురికి ఆదర్శమన్నారు. ఎప్పుడు నవ్వుతూ ఉండే మాల్యాద్రి అందరికీ ఆప్తుడుగా ఉండేవారన్నారు. ఈ సమావేశంలో జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి బండి రామకృష్ణ, ఇమిటేషన్ జ్యూయలరీ పార్కు మెంబర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ గౌరవాధ్యక్షుడు చలమలశెట్టి నరసింహారావు, అధ్యక్షుడు పి.వెంకట సుబ్బారావు, కార్యదర్శి అంకెం జితేంద్రకుమార్, చలమలశెట్టి దుర్గావరప్రసాదరావు, మట్టా శ్రీనివాసరావు, నరహరిశెట్టి వెంకట సుబ్బారావు, ఆలపాటి రమేష్, ధవళేశ్వరపు ఉమామహేశ్వరరావు, గుంటుముక్కల రామబ్రహ్మం, చలమలశెట్టి వెంకట సత్యనారాయణ, టీడీపీ నాయకుడు చిన్నం శివ, జనసేన నాయకుడు మాదివాడ రాము తదితరులు పాల్గొన్నారు. సంతాప సభలో పాల్గొన్న రవీంద్ర, బండి రామకృష్ణ, పలువురు ప్రముఖులు మాల్యాద్రి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.



సమావేశంలో మాట్లాడుతన్న రవీంద్ర

లక్ష్మీనారాయణ సలహాలు అధికారులు తీసుకోవాలి

మచిలీపట్నం టౌన్, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి) : పంచాయతీరాజ్ శాఖ డీఈఈగా సేవలందించిన తోట లక్ష్మీనారాయణ సలహాలు, సూచనలు అధికారులు తీసుకోవాలని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. జడ్పీ హాలులో పదవీ విరమణ సందర్భంగా తోట లక్ష్మీనారాయణ అభినందన సభ జరిగింది. మంత్రి కొల్లు రవీంద్రతో పాటు జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి బండి రామకృష్ణ, జిల్లా తెలుగురైతు అధ్యక్షుడు గోపు సత్యనారాయణ, ఇమిటేషన్ జ్యూయలరీ పార్కు అసోసియేషన్ గౌరవాధ్యక్షుడు చలమలశెట్టి నరసింహారావు, బీజేపీ నాయకుడు, రిటైర్డు ఏఎస్పీ సుశీల్‌రావు పాల్గొన్నారు.



సన్‌స్టార్ స్కూల్‌లో రక్తదానం చేస్తున్న యువకులు

రక్తదానం మహోన్నతం

మచిలీపట్నం టౌన్, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి) : రక్తదానాన్ని మించిన దానం మరొకటి లేదని కృష్ణా విశ్వవిద్యాలయం డీన్ సుందరకృష్ణ అన్నారు. సన్‌స్టార్ స్కూల్‌లో రక్తదాన శిబిరాన్ని సుందరకృష్ణ ప్రారంభించి ప్రసంగించారు. మాజీ ఎమ్మెల్సీ బచ్చు ల అర్జునుడు కుమారుడు బచ్చుల నాగబాబు తదితరులు 67 మంది రక్తదానం చేశారు. మనం చేసి న రక్తదానం మరొకరి ప్రాణం కాపాడేందుకు వీలవుతుందన్నారు. మానవత స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు, స్టార్ విద్యా సంస్థల అధినేత, ఇండియన్ రెడ్‌క్రాస్ కార్యవర్గ సభ్యుడు పి. శ్రీరామ్ రక్తదానం చేసి మాట్లాడారు. ఇండియన్ రెడ్‌క్రాస్ సెక్రటరీ భవిరి శంకరనాథ్, కోశాధికారి రాంబాలాజీ, డాక్టర్ హనుమంతయ్య, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ మచిలీపట్నం అధ్యక్షుడు డాక్టర్ శివప్రసాద్, శ్రీరాములు, కోటి, బొమ్మిడి గణేష్, ఆదిత్య తదితరులు మాట్లాడారు.



ఐవీఎంలో సెమీక్రిస్మస్

చల్లపల్లి, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి) : పురిటిగడ్డలోని ఐవీఎం హోంలో ఆదివారం సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఐవీఎం ఫౌండేషన్ ప్రెసిడెంట్ డాక్టర్ వేములపల్లి సురేష్ క్రిస్మస్ సందేశం ఇచ్చారు. డాక్టర్ వేములపల్లి సురేష్ ఆర్థిక సహాయంతో కార్పొరేట్, ప్రైవేట్ పాఠశాలల్లో చదువుకుంటున్న 106 మంది బాలబాలికలకు క్రిస్మస్ బహుమతులు అందజేశారు. సంస్థ ప్రతినిధులు వేములపల్లి విజయ, వేములపల్లి సోఫీ పాల్గొన్నారు.

మకర తోరణాల సమర్పణ



అవనిగడ్డ రూరల్, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి): వేకనూరు సూర్యనారాయణ స్వామి దేవాలయంలోని స్వామివార్లకు అశ్వారావుపాలెంకు చెందిన యక్క టి వేణు గోపాల కృష్ణ - ఉదయ లక్ష్మి దంపతులు వెండి మకర తోరణాలు సమర్పించారు. ఆలయ ధర్మకర్తలు తుంగల వీరవసంతరావు - ఇందిరా దంపతులు దాతలను అభినందించారు.

రామకృష్ణ కుటుంబానికి పరామర్శ

మోపిదేవి, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి) : ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన మోపిదేవి గ్రామ టీడీపీ అధ్యక్షులు కావూరి రామకృష్ణ కుటుంబ సభ్యులను నియోజకవర్గ టీడీపీ నేతలు పరామర్శించారు. మోపిదేవి పంచాయతీ శివారు రావివారిపాలెంలోని ఆయన ఇంటికి ఆదివారం ఉదయం వెళ్లి రామకృష్ణ చిత్రపటం వద్ద పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. టీడీపీ నియోజకవర్గ నాయకులు బొబ్బా గోవర్ధన్, కొల్లూరి వెంకటేశ్వర రావు, కోడూరు మండల టీడీపీ అధ్యక్షులు బండే శ్రీనివాసరావు, టీడీపీ నేతలు మేడికొండ విజయ్, కొక్కిలిగడ్డ జాన్ విల్సన్ తదితరులు పాల్గొన్నారు.

వైద్య శిబిరానికి విశేష స్పందన

అవనిగడ్డ, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి) : ఏషియన్ వాస్క్యులర్ హాస్పిటల్స్ (హైదరాబాద్) సహకారంతో మండల జనసేన పార్టీ అధ్యక్షులు గుడివాక శేషబాబు ఆధ్వర్యంలో ఎస్.వి.ఎల్.క్రాంతి జూనియర్ మరియు డిగ్రీ కళాశాల ఆవరణలో ఆదివారం ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. డాక్టర్ సోమాచారి వైద్య పరీక్షలు చేశారు. 105 మందికి పరీక్షలు చేసి, 35 మందిని ఆధునిక చికిత్సకు రిఫర్ చేశారు. డాక్టర్ సోమాచారిని ఘనంగా సత్కరించారు. యానాది మహానాడు ప్రధాన కార్యదర్శి నక్కా విజయబాబు, ఆది రామ్మోహనరావు, తోట అంజనేయులు, గుడివాక రామాంజనేయులు, సింహాద్రి మోక్షానందం, ఉద్దండి అంజి పాల్గొన్నారు.

హైందవ శంఖారావాన్ని విజయవంతం చేయండి

మచిలీపట్నం టౌన్, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి) : హైందవ శంఖారావాన్ని విజయవంతం చేయాలని అమరావతి సత్యానంద యోగాశ్రమ పీఠాధిపతి స్వామి చైతన్యానంద సరస్వతి అన్నారు. దత్తాశ్రమంలో ఆదివారం విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో స్వామి జీ అభిభాషణ చేశారు. విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షుడు బూరగడ్డ శ్రీనాథ్, డాక్టర్ బి. ధన్వంతరీ ఆచార్య, న్యాయవాది కూనపరెడ్డి శ్రీనివాసరావు, చిట్టికుమారి తదితరులు మాట్లాడారు.

విద్యారంగ సమస్యలను పరిష్కరించాలి

మచిలీపట్నం టౌన్, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి) : విద్యారంగం సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని, టీచర్ల బకాయిలను సత్వరం చెల్లించాలని ఏపీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు జి. హృదయరాజు డిమాండ్ చేశారు.

మచిలీపట్నం వేంకటేశ్వర డిగ్రీ కళాశాలలో ఆదివారం ఏపీటీఎఫ్ జిల్లా కమిటీ సమావేశం జరిగింది. జిల్లా అధ్యక్షుడు కె. శేషగిరి అధ్యక్షతన జరిగిన సమావేశంలో హృదయరాజు మాట్లాడారు. వెంటనే 30 శాతం ఐఆర్‌ను ప్రకటిం చా లన్నారు. ఉపాధ్యాయులకు బోధనేతర పనులు తగ్గించాలన్నారు. జి. సత్యనారాయణ, బి. లంకేష్, దస్తగిరి, తమ్ము నాగరాజు, స్వామి, కె. శ్రీనివాసరావు, టి.రేణుకారావు, సంతోష్‌కుమార్,సిహెచ్.సాంబశివరావు, జి. సుమన్ తదితరులు పాల్గొన్నారు.